దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 150 | ది.16-8-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# పేదవాడు ఆకలితో ఉండకూడదన్నదే అన్నక్యాంటీన్ల లక్ష్యం

## గుడివాడలో అన్నక్యాంటీన్ ను ప్రారంభించిన చంద్రబాబు నాయుడు



- రూ.5లకే భోజనంతో కూలీలు, కార్మికులు, పేదలకు లబ్ది
- పేదవాడి కడుపు నింపడం కన్నా సంతృప్తి ఏముంటుంది?
- రాష్ట్ర వ్యాప్తంగా 203 క్యాంటీన్లు ప్రారంభిస్తాం
- అన్నక్యాంటీన్ల నిర్వహణకు రోజుకు రూ.53 లక్షల ఖర్చు
- అన్నక్యాంటీన్ కు విరాళం అందించేందుకు దాతల ఆసక్తి
- అన్నక్యాంటీన్ల ప్రారంభానికి ఎన్టీఆర్, డొక్కా సీతమ్మే స్ఫూర్తి
- సామాన్యులతో కలిసి భోజనం చేసిన సీఎం చంద్రబాబు, భువనేశ్వరి



**గుడివాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** పేదవాడు ఆకలితో ఉండకూడదన్నదే అన్నక్యాంటీన్ల లక్ష్యం, క్యాంటీన్లు శాశ్వతంగా, నిరంతరాయంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గుడివాడలో సతీమణి భువనేశ్వరితో కలిసి అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... 4వ సారి సీఎం అయ్యా...ఎన్నో కార్యక్రమాలు చేపట్టా. అన్నక్యాంటీన్ లాంటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. స్వాతంత్ర్య దినోత్సవరం రోజున క్యాంటీన్లు ప్రారంభించి నిజమైన దేవుళ్లైన మీ దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉంది. అన్నక్యాంటీన్ ప్రారంభించినప్పుడు భోజనం చేయడానికి వచ్చిన వారి అభిప్రాయాలు విన్నాక సంతోషంగా ఉంది. ఎన్టీఆర్ మొదటి సారి ఎమ్మెల్యే అయిన ఈ గుడివాడలో అన్నక్యాంటీన్ ప్రారంభించా. ఎన్టీఆర్ పుట్టిన ఈ ప్రాంతంలో ఎవరూ ఆకలితో ఉండ కూడదని కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గుడివాడకు టీడీపీ ఎప్పుడూ రుణపడి ఉంటుంది." అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. భోజనం చేయడానికి వచ్చిన వారికి సీఎం చంద్రబాబు, భువనేశ్వరి స్వయంగా వడ్డించారు. వారితో కలిసి భోజనం చేసి కాసేపు ముచ్చటించారు. ఒక్కొక్కిరిని పలకరించి వారి కుటుంబ పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పేరుమార్చుకుని అన్నం పెట్టాలన్నా పట్టించుకోలేదు..** "ప్రతి ఒక్కరం జానెడు పొట్టకోసమే బతుకుతాం. డొక్కా సీతమ్మ ఆ రోజుల్లోనే ఆకలితో తన వద్దకు వచ్చేవారికి ఏ సమయంలోనైనా అన్నం పెట్టేవారు. అందుకే డొక్కా సీతమ్మ శాశ్వతంగా గుర్తున్నారు. ఎన్టీఆర్ మొదటి సారి సీఎం అయ్యాక తిరుపతి వచ్చి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. దానికి ట్రస్ట్ కూడా ఏర్పాటు చేశారు. దర్శనానికి వచ్చిన వారు విరాళాలు కూడా ఇస్తున్నారు. టీటీడీ నిధులు ఖర్చులేకుండా ట్రస్ట్ వచ్చిన విరాళాలతో రోజూ భోజనం పెడుతున్నారు. 2018లో నేను అన్నా క్యాంటీన్లు ప్రారంభించా. అన్నం అందరికీ అవసరం. క్యాంటీన్ల పున:ప్రారంభంతో ఆటో డ్రైవర్లు, వీధి వ్యాపారులు, షాపుల్లో పని చేసేవారిలో ఆనందం ఉంది. రోజువారి సంపాదనలో రూ.100 లు భోజనానికే సరిపోతే కుటుంబాన్ని పోషించడం కష్టంగా ఉందని చెప్తున్నారు. అందుకే రూ.15లతో మూడు పూటలా ఆహారం పెట్టే కార్యక్రమాన్ని చేపట్టాం. 203 అన్న క్యాంటీన్లు నాడు ప్రారంభించాం. రోజూ 1.41 లక్షల మంది చొప్పున టీడీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి 4.60కోట్ల మందికి ఆహారం అందించాం. ఇందుకుగాను రూ.130 కోట్లు ఖర్చు పెట్టాం. మంచి కార్యక్రమాలను కొనసాగించాల్సిన గత ప్రభుత్వం అన్నక్యాంటీన్ మూసేసింది. నచ్చిన పేరు పెట్టుకుని అన్నదానం కొనసాగించాలని అడిగినా పట్టించుకోలేదు. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు భోజనం పెట్టేందుకు ముందుకు వస్తే దుర్మార్గంగా వ్యవహరించి దౌర్జన్యం చేశారు. అన్నంపెట్టేవారిని కూడా పెట్టనీయలేదు. ఆనాడు మంచి బిల్డింగులు, మంచి ప్రదేశాల్లో క్యాంటీన్లు నిర్మించాం. ఆహారం కూడా నాణ్యతతో అందించాం. నేడు 100 క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం...సెప్టెంబర్ నెల చివరి నాటికి 203 క్యాంటీన్లు అందుబాటులోకి తెస్తాం. గిరిజన ప్రాంతాల్లో అన్ని మండలాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. ఒక్కో క్యాంటీన్ నుండి రోజుకు 350 మందికి ఆహారం అందించి... రద్దీని బట్టి పెంచుతాం. ఒక్కో క్యాంటీన్ కు రోజుకు రూ.26,256లు ఖర్చు అవుతుంది. 100 క్యాంటీన్లకు రూ.26 లక్షలు ఖర్చు అవుతుంది. 203 క్యాంటీన్లకు రూ.53.28 లక్షలు ఖర్చు అవుతుంది. సంవత్సరానికి రూ.200 కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం. కానీ గత ప్రభుత్వం పేదవాళ్ల పొట్టగొట్టింది. ఎందుకు అన్నక్యాంటీన్లు మూసేశారు? అన్నక్యాంటీన్ పెత్తందారులదా.?" అని సీఎం ప్రశ్నించారు.

**అన్నక్యాంటీన్ల నిర్వహనకు రోజుకు రూ.53 లక్షల ఖర్చు..** 'అల్పాహారానికి రూ.22, మధ్యాహ్న, రాత్రి భోజనానికి కలిపి రూ.68ల ఖర్చుతో మూడు పూటలకు రూ.90 లు అవుతుంది. తినేవారు రూ.15 చెల్లిస్తే మిగతా రూ.75 ప్రభుత్వం, దాతలు ద్వారా ఖర్చు చేస్తాం. 203 అన్నక్యాంటీన్లకు రూ.53 లక్షలు ఖర్చు అవుతుంది. అన్నక్యాంటీన్లకు ఆహారం సరఫరా చేసే బాధ్యతను అక్షయపాత్రకు అప్పగించాం. ఆ సంస్థ ఇప్పటికే 23 లక్షల మందికి రోజూ మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేస్తోంది. అన్నక్యాంటీన్లకు ఆహారం సరఫరా కోసం 11 కిచెన్లను ఏర్పాటు చేశారు. పెనుమత్స శ్రీనివాసరాజు, నారా భువనేశ్వరి రూ.1 కోటి చొప్పున విరాళం ఇచ్చారు. అన్నిదానాల కంటే అన్నదానం పవిత్రమైంది...ఇదొక మంచి పుణ్య కార్యక్రమం. రాష్ట్రంలో ఉండే దాతలకు పిలుపునిస్తున్నా...క్యాంటీన్లకు తోచిన స్థాయిలో విరాళాలు అందించండి.

# ప్రాజెక్టులపై చర్చకు మేము సిద్ధమే..

- మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు సిద్దమా?
- వైరా సభ నుంచి సవాల్ విసిరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- పది ఏండ్లు అధికారంలో ఉండి లక్ష రూపాయలు రుణమాఫీ చేయని గత ప్రభుత్వం
- సవాల్ విసిరిన 15 రోజుల్లోనే రుణమాఫీ చేసిన నిబద్దత కాంగ్రెస్ ప్రభుత్వానిది



**ఖమ్మం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** సాగునీటి ప్రాజెక్టులపై చర్చించడానికి ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, (రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క) నేను సిద్ధంగా ఉన్నామని టైం, ప్లేస్ ఎక్కడో చెప్తే అక్కడికి వస్తామని, చర్చకు రావడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావులు సిద్ధమేనా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన సాగునీటి ప్రాజెక్టుల ను పూర్తి చేయకుండా రీ డిజైన్ పేరిట బిఆర్ఎస్ పాలకులు దోపిడికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. రెండు లక్షల రుణమాఫీ సందర్భంగా గురువారం ఖమ్మం జిల్లా వైరా పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి భట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్లు ఇచ్చేందుకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరా, రాజీవ్ సాగర్ లకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 2016 నాటికి దాదాపుగా పనులు పూర్తి కావచ్చాయని కేవలం రూ. 1548 కోట్లు ఖర్చు పెడితే పూర్తయ్యే ఈ ప్రాజెక్టులకు రీ డిజైన్ పేరిట రూ. 23 వేల కోట్లకు పెంచి, ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడా 10 సంవత్సరాల్లో నీళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. రూ.38 వేల కోట్ల రూపాయలతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పనులు మొదలు పెట్టి రూ. 10 వేల కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఖర్చు అయిందన్నారు. కేవలం రూ. 28 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుకు 1.25 లక్షల కోట్ల రూపాయలకు రీ డిజైన్ పేరిట అంచనాలు పెంచి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోపిడీ చేసిందన్నారు. కేవలం రూ. 30 వేల కోట్లు రూపాయలు ఖర్చు పెడితే రాష్ట్రంలో 21 లక్షల 50 వేల ఎకరాలు సాగులోకి వచ్చి ఉండేదన్నారు. కేవలం కమిషన్ల కోసం రీ డిజైన్ ల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన గత బిఆర్ఎస్ పాలకులు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తమ మానస పుత్రిక అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాజెక్టు పూర్తి కానప్పటికీ డబ్బులు దండు కోవడానికి పంపులను కొనుగోలు చేసి తీసుకొచ్చారని, నిరుపయోగంగా ఉండటంతో తుప్పు పట్టి పోకుండా వాటిని వినియోగంలోకి తీసుకురావాలని అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం కేవలం 75 కోట్లతో రాజీవ్ లింకు కెనాల్ నిర్మాణం చేసి వైరా ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చి అక్కడ నుంచి ఎన్ ఎస్ పి ఎల్ కాలువల ద్వారా 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు పంప్ హౌస్ లను ప్రారంభించిన ఈరోజు రాష్ట్ర చరిత్రలో లిఖించబడుతుందన్నారు.

**దేశంలోనే రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిది..** దేశ చరిత్రలో కనివిని ఎరుగని విధంగా ఏ రాష్ట్రం చేయని విధంగా ఏకకాలంలో 2 లక్షల రూపాయలను రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అమలు చేయడం సాధ్యం కాదు అన్న రెండు లక్షల రూపాయల రుణమాఫీని సుసాధ్యం చేసిన ఈరోజు దేశ చరిత్ర లో లికించబడుతుంది అన్నారు. రాజకీయ ఓనమాలు దిద్దిన వైరాలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసే బాధ్యత దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పాలకులు లక్ష రూపాయల కూడా రుణమాఫీ చేయలేదన్నారు. సవాల్ విసిరిన 15 రోజుల్లోనే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత మా ప్రభుత్వాన్నిదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి తేడా ఏంటో ప్రజలే గమనించాలని అన్నారు. నవ్వుతూనా భవిష్యత్తు అన్నట్టుగా రాష్ట్ర చరిత్ర ఎన్నడు లేని విధంగా వ్యవసాయ శాఖకు ఈ వార్షిక సంవత్సరం బడ్జెట్లో రూ. 72 వేల కోట్లు కేటాయించిన ఘనత ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఒకవైపు వ్యవసాయాన్ని మరోవైపు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. విదేశాలకు వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు ఈ రాష్ట్రానికి రూ. 36 వేల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చినందుకు రాష్ట్ర ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# బెస్ట్ విజన్ కంటి హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం



**దుండిగల్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి కోరిక మేరకు వారి ఆధ్వర్యంలో ప్రగతినగర్ కమాన్, బెస్ట్ విజన్ కంటి హాస్పిటల్ వారిచే గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సర్వేంద్రీయానాం నయనం ప్రదానం అన్నారు పెద్దలు ప్రతి మనిషి చీకటి బతుకులు అంటే ఏమి లేకుండ ఉండుట మాత్రమే కాదు పూర్తి అంధకారంలో జీవించాలంటే అంతకు మించి నరకం ఇంకొకటి లేదు కావున నేటి నుండి వారం రోజులు పాటు నిర్వహించే ఈ యొక్క ఉచిత కంటి వైద్య కార్యక్రమం కొనసాగుతుందని, కావున ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి, గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, సరిగారి సత్తిరెడ్డి బీఆర్ఎస్ నాయకులు మురళి యాదవ్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి...?

- పునాదిపాడు గ్రామానికి చెందిన రైతు పొలంలో జరిగిన సంఘటన
- విషయం నిజమైతే పోలీస్ స్టేషన్‌లో సెటిల్‌మెంట్ ఎందుకని విమర్శలు
- రైతుకు పోలీసులు కొమ్ముకాస్తున్నారని మృతుడి బంధువుల ఆరోపణ..





**కంకిపాడు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పునాదిపాడు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పునాదిపాడు గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో మోటారు పనిచేయడం లేదని ఉంగుటూరు మండలం మానికొండ గ్రామానికి చెందిన మెకానిక్ వీర్ల మల్లిఖార్జున స్వామికి రైతు విషయం తెలపడంతో మల్లిఖార్జున స్వామి పొలంలో వ్యవసాయ మోటారు మరమ్మతుల కోసం వెళ్లగా మరమ్మతులు చేస్తున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై మల్లిఖార్జున స్వామి అక్కడికక్కడే మృతి చెందారు. రైతు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి పోస్టుమార్టానికి మృద్దేహాన్ని ఉయ్యూరు తరలించారు. చనిపోయిన స్వామికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి సమాచారం ఇచ్చి వారు వచ్చేలోపు మృతదేహాన్ని ఉయ్యూరు ప్రభుత్వ ఆస్ప్రత్రికి తరలించారు. దీంతో సమాచారం తెలుసుకున్న మృతుడి బంధువులు సంఘటనా స్థలం నుంచి మేము రాకుండా మృతదేహాన్ని అంత త్వరగా ఉయ్యూరు ఎందుకు పంపారు అనే విషయాన్ని రైతును, పోలీసులను ప్రశ్నించారు???. మృతుడి బంధువులు కంకిపాడు పోలీస్ స్టేషన్ ఎదురుగా ధర్నాకు దిగారు. దీంతో కంకిపాడు పోలీసులు ఆందోళనకు దిగిన మృతుడి కుటుంబ సభ్యులతో చర్చలు చేపట్టారు.

**విద్యుదాఘాతంతోనే మృతిచెందాడా..?** మృతుడు మల్లిఖార్జున స్వామి ఒక మెకానిక్ గత కొద్ది సంవత్సరాలుగా మండలంలో అనేక గ్రామాల్లో విద్యుత్ మోటార్ల రిపేర్లు చేస్తుంటాడు. మృతుడికి పనిలో మంచి అనుభవం ఉందని మృతుడి కుటుంబ సభ్యులు, పలు గ్రామాల రైతులు తెలుపుతున్నారు. ఇలాంటి వ్యక్తి మోటారు మరమ్మతులు చేస్తుండగా మృతిచెందాడు అనేది పలువురిలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు సదరు రైతు పొలంలో ఏమి జరిగింది అనేది తెలియకుండా మృతదేహాన్ని అంత హడావుడిగా ఎందుకు ఉయ్యూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాల్సి వచ్చింది. దీనికి పోలీసులు ఎందుకు సహకరించాల్సివచ్చిందనే విషయంపై కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. రైతును స్థానిక పోలీసులు కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారని బంధువులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మల్లిఖార్జున స్వామి మృతిపై కుటుంబ సభ్యులకు, రైతుకు మధ్య పోలీసులు రాజీ కుదిర్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కేసు నమోదు చేసిన పోలీసులు జరిగిన సంఘటనపై విచారణ జరిపి నిజా ,నిజాలు నిగ్గు తేల్చకుండా ఎంతో కొంత పరిహారం తీసుకొని రాజీ చేసుకుని విధంగా పోలీసులు సహకరిస్తున్న తీరుపై బాధితులకు న్యాయం జరిగేనా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# రాష్ట్రం అన్ని విధాలుగా ప్రగతి పథంలోకి

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- ఆకట్టుకున్న కవాతు, శకటాల ప్రదర్శన



**కాకినాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్, ఎన్సీసీ, దళాలు నిర్వహించిన సాంప్రదా కవాతు ఆహూతులను అలరించింది. ఈ ప్రదర్శనలో ఉత్తమ కవాతుకుగాను ప్రథమ బహుమతి ఆర్మడ్ రిజర్వ్ పోలీస్, ద్వితీయ బహుమతిని 3ఆంధ్రా ఎన్సీసీ బాలికల బెటాలియన్, తృతీయ బహుమతి ఎన్సీసీ 8ఆంధ్రా బృందాలకు ముఖ్య అతిథి డిప్యూటీ సీఎం కె పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 11 శకటాలు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని ప్రదర్శించాయి. తొలుత దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అన్నవరం శ్రీ వీర వేంకట సత్యన్నారాయణ స్వామి ఆలయ శకట ప్రదర్శన జరిగింది. పవన్ కళ్యాణ్కు వేద ఆశీర్వచనలు అందజేశారు. తదుపరి వరుసగా జిల్లా పౌరసరఫరాల సంస్థ (రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు విధానం, పోర్టఫైడ్ బియ్యం పంపిణీ), గృహ నిర్మాణ సంస్థ (ప్రదాన మంత్రి ఆవాస యోజన), విద్యా శాఖ( అబ్దుల్ కలాం....తల్లికి వందనం, డోక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం)బీ కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్(అన్నా క్యాంటీన్, బోటు బిల్డింగ్ యార్డ్), గ్రామీణ నీటి సరఫరా శాఖ(పారిశుధ్యం, జల్ జీవన్ మిషన్ ఇంటింటికి తాగునీరు), జిల్లా నీటి యాజమాన్య సంస్థ (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (మంచినీటి చెరువులు, మొక్కలు పెంపకం, జలకళ)బీ వైద్య ఆరోగ్యశాఖ (108, 104, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్, ఏఎన్ఎం ఆశ వర్కర్లు) జిల్లా పర్యటక శాఖ (సముద్ర తీర ప్రాంతల అభివృద్ధి), జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ) రాష్ట్ర విపత్తు స్పందన, అగ్ని మాపక సేవలు శకటాలు ఆకట్టుకున్నాయి. అలాగే పోలీసు జాగిలాల వివిధ విన్యాసాల ప్రదర్శన ఈ వేడుకల సందర్భంగా చూపరులను ఆకట్టుకుంది. ఉత్తమ శకటాల ప్రదర్శనగాను జిల్లా విద్యాశాఖకు ప్రథమ బహుమతి, జిల్లా గృహ నిర్మాణ సంస్థకు ద్వితీయ బహుమతి, జిల్లా గ్రామీణా నీటి సరఫరా శాఖకు తృతీయ బహుమతలను కైవసం చేసుకున్నాయి.

**అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు..** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటిచెప్పాయి. శంఖవరం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, కాకినాడ జగన్నాథపురం సెయింట్ ఆన్స్ ఎయిడడ్ హైస్కూల్, ఉమా మనోవికాస కేంద్రం-రాయుడు పాలెం, కాకినాడ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, మునిసిపల్ కార్పొరేషన్ బాలికల పాఠశాల-సాలిపేట విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఉమా మనోవికాస కేంద్రానికి చెందిన విభిన్న ప్రతిభావంతులు నృత్య ప్రదర్శన సందర్భంగా పవన్ కళ్యాణ్ చిన్నారుల వద్దకు స్వయంగా వెళ్లి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సాంస్కృతిక ప్రదర్శనలలో ప్రథమ బహుమతిని కాకినాడ జగన్నాథపురం సెయింట్ ఆన్స్ ఎయిడడ్ హైస్కూల్ విద్యార్థులకు, ద్వితీయ బహుమతి ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, తృతీయ బహుమతిని కేజీబీవీ-శంఖవరం విద్యార్థులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఇతర ప్రజా ప్రతినిధులు అందించారు.

**ప్రభుత్వ పథకాల సమాచారంతో స్టాళ్లు..** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా స్వతంత్ర సమర యోధులు ఆర్ట్ గ్యాలరీ ప్రదర్శన, ఉద్యాన, మైక్రో ఇరిగేషన్, సెరీ కల్చర్‌బీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పీజీ ఆర్ఎస్), వ్యవసాయం, అటవీ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖల డ్వాక్రా ఉత్పత్తులు, ఎస్సీ ఎస్టీ బీసీ గిరిజన సంక్షేమ శాఖల కార్యకలాపాలు స్టాళు, జిల్లా పంచాయతీ, జిల్లా పరిషత్తుబీ పశు సంవర్ధక, మత్స్యశాఖలు స్టాల్స్ లను ఏర్పాటు చేశాయి. వీటిలో ఉత్తమ స్టాళ్లుగా జిల్లా పంచాయతీ, ఉద్యాన సరికల్చర్ ఏపీఎంఐపీ, స్వతంత్ర సమరయోధుల ఆర్ట్ గ్యాలరీలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులు అందుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో విధాలుగా అన్ని రంగాల్లో పురోగతించేందుకు ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం అనేక విధాలుగా ప్రణాళిక కు పంపగలరు.

# టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కుత్బుల్లాపూర్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విలేఖరుల బృందం గురువారం ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈవేడుకలలో నియోజకవర్గం అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి శంకర్, యూనియన్ సలహాదారుడు దప్పురామస్వామి కలిసి జెండా ను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...నిత్యం ప్రజలతో ప్రభుత్వానికి అధికారులకు వారధిగా పని చేసే జర్నలిస్టులకు నిజమైన స్వతంత్రం అందలేదని పేర్కొన్నారు. సమాజంలో ఫోర్త్ పిల్లర్ గా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ, దేశానికి వారు చేసిన సేవలను, పోరాటాలు మరువులేనివని కొనియాడారు. ఈకార్యక్రమంలో యూనియన్ సభ్యులు బాలరాజ్, వెంకట్, నామా మోహన్, సాయిరాజ్, కుమార్ గౌడ్, సౌభాగ్యవతి, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**కాకినాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** భారత దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటములకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జండా వందనం చేసి ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పు మురళీకృష్ణ పూజారి జగన్నాథరావు బత్తుల సత్య ప్రసాద్ సహకారంతో ఐదు కేజీల బియ్యం బస్తాలను పేదలకు పంపిణీ చేసి ఫౌండేషన్ ఏర్పర్చిన అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ ద్వారా 809 పేదలకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధిన్చిందని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన అన్న కేంటిన్లను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రారంభించి పేదలకు రూ.5/-లకే అల్పాహారం, భోజనం అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. లోకేష్ యువజన ఫౌండేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈసందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మల్లాడి జై బాబు ముమ్మిడివరం ఫౌండేషన్ అధ్యక్షులు అంగాన్ని శేషగిరి వర్మ మండపాక వీర వెంకట సత్యనారాయణ కర్రి వీరబాబు కళ్యాణ్ చక్రవర్తి ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైలవరం ప్రెస్ క్లబ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మైలవరం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రెస్ క్లబ్ ఆవరణలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనం గా జరిగాయి.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొడ్డు విజయ్ బాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఎందరో మహానుభావుల పోరాట ఫలితంగా సాధించిన స్వాతంత్ర్యాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యత గా స్వీకరించి స్వాతంత్ర్య ఫలాలను అందిపుచ్చు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జి.నాగరాజు,ఉపాధ్యక్షులు పి.వెంకటరత్నం,కోశాధికారి వి.వెంకట్ సహాయ కార్యదర్శులు హరి, సురేష్, సభ్యులు సత్య,ఎం.తిరుపతి రావు, దుర్గా నాగేంద్ర,ఏపిఎంపిఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి చైతన్య, నాయకులు మురళీ,చిట్టిబాబు,మట్టా రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్దార్థ విద్యాలయలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు




**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని స్థానిక సిద్దార్థ విద్యాలయలో ఈ రోజు స్వతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి లలితకామేశ్వరి జెండా వందనం నిర్వహించి, విద్యార్థులను ఉద్దేశిస్తూ ముఖ్య ప్రసంగాన్ని అందించారు. ఆమె మాట్లాడుతూ పిల్లలు అందరు దేశభక్తి కలిగివుండాలని, జాతీయ పండుగల ముఖ్య ఉద్దేశాన్ని పిల్లలు తెలుసుకోవాలని, జీవితంలో మంచి క్రమ శిక్షణతో పెరిగి పెద్దవారై దేశానికి సేవలు చేసే విధంగా అభివృద్ధి చెందాలని, క్రమశిక్షణతో పెరిగి తల్లి దండ్రులకు, స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు. అలాగే స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వీరమాచనేని ధనలక్ష్మి క్రమశిక్షణ మరియు స్వతంత్ర్య దినోత్సవ ముఖ్య ఉద్దేశాలను పిల్లలకు వివరించారు, తరువాత ప్రైమరి ఇన్చార్జ్ శ్రీమతి ఉప్పులూరి శ్రీదేవి మాట్లాడుతూ పిల్లలు, దేశభక్తి, ఇకమత్యం కలిగి ఉండాలి అని చెప్పారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ K. బాలస్వామి భారతదేశ చరిత్రను, స్వాతంత్ర పోరాటం గురించి తెలియజేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, పిల్లలూ దేశభక్తి గీతాలు ఆలపించారు, తరువాత శ్రీమతి లలితకామేశ్వరి గారి చేతులమీదగా బహుమతి ప్రధానోత్సవం జరిగినది. అందరకి మిఠాయులు పంచిపెట్టారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాపులపాడు నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** తొలుత పాఠశాల నుండి బస్ స్టాండ్ వంకు 150 అడుగుల త్రివర్ణ పతా కంతో విద్యార్దులు భారత మాతకు జై అంటూ నినాదాలు హోరెత్తించారు. మాజీ లోక్సభ సభ్యులు శ్రీ మాగంటి బాబుగారు స్వతంత్ర భారత్ కు జై అంటూ ఉత్సాహంగా నినదించారు. పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీ వై శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు సత్య ప్రసాద్ ఆర్థిక సౌజన్యంతో వేడుకలు ఘనంగా నిర్వహించారు సబ్ ఇన్స్పెక్టర్ జనర్ధన్ 10000, వల్లభనేని రాజేష్ 5000 నగదు బహుమతులు అందచేశారు. విజయ డెయిరీ వారు మజ్జిగ పాకెట్స్ పంపిణీ చేశారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి గ్రామ పంచాయతీ నుండి బహుమతులు అందచేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్దులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో HM నాగేశ్వర రావు సత్య ప్రసాద్, బోస్, zptc గంగభవాని, సర్పంచ్ కమలా భాయి, ఉప సర్పంచ్ శ్రీ మన్నారాయణ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో నడుచుకోవాలి..!

● ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీ కొనకళ్ళ



**కోడూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో నడుచుకోవాలని మాజీ పార్లమెంటు సభ్యులు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు అన్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కోడూరు మండల ఎన్డీఏ శ్రేణుల బండే శ్రీనివాసరావు, ఉల్లి శేషగిరిరావు, ముద్దినేని చంద్రావు, బచ్చు వెంకటేష్ ల ఆధ్వర్యంలో స్థానిక శ్రీ దాన శక్తి ఆర్యవైశ్య ప్రార్థనా మందిరం వద్ద నిర్వహిస్తున్న ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సాధన కోసం ఎందరో మహనీయులు అమరులైయారని వారి ఆశయ ఆశయాలను స్మరించుకుంటూ నేడు కోడూరు మండలంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల, పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ వద్ద ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కోడూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కోడూరు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ ఐ పి శిరీష ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పోలీస్ స్టేషన్ ప్రాంగణమంతా బహు సుందరంగా అలంకరించి, లక్ష్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులచే జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ...వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని కోరారు. అనంతరం మిఠాయిలు పంచి పంచారు. స్టేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు దేశ భక్తిని పెంపొందించు కోవాలి-లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి

● ఎల్ బి ఆర్ సి ఈ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**మైలవరం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరు దేశ భక్తిని పెంపొందించు కోవాలని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి అన్నారు.కళాశాల యన్.ఎస్.ఎస్.యూనిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ మరియు ఎన్.సి.సి వారి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి జాతీయ పతాకా న్ని ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దాదాపు 90 సంవత్సరా లు మన ఫ్రీడమ్ ఫైటర్స్ చేసిన కృషి వల్ల మనకు స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు.విద్యార్థినీ,విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే వాళ్ళ భవిషత్ ఎంతో బాగుటుందని దానితో పాటు దేశానికి కూడా యువత ఎంతో అవసరమని అన్నారు.భారత దేశంలో పుట్టినందుకు గర్వంగా చెప్పుకోవాలని, దేశానికి ఏదో ఒక రూపంలో సేవ చేసి భారత మాత రుణం తీర్చుకోవాలన్నా రు.విద్యార్థిని, విద్యార్థులకు స్ఫూర్తి క్లబ్ వారు నిర్వహించిన వ్రాత, మౌఖిక మీద పోటీలను నిర్వహించి వాటిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందచేశారు.ఏక్ పేడ్ మా కా నామ్ సందర్భంగా యల్.బి.ఆర్.సి.ఈ ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో చైర్మన్ ప్రసాద్ రెడ్డి మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు,వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, కళాశాల ట్రస్ట్ బోర్డ్ మెంబర్స్ ఫిజికల్ డైరెక్టర్లు డా.యన్.వి.రాజ్ కుమార్, యస్.దుర్గా రెడ్డి, బేబీ రాణి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్, యన్.సి.సి ఇన్ ఛార్జ్ ఆర్.పవిత్ర మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వాడ వాడల మువ్వన్నెల రేపరేపలు

● కృత్తివెన్ను బంటుమిల్లి మండలాల్లో అంబరాన్ని అంటిన 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు..



**కృత్తివెన్ను,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** తెల్ల దొరల దుర్మార్గపు, దుర్నీతి, హింసాత్మక పాలన నుంచి భరత మాత స్వేచ్ఛ వాయువులు పీల్చుకుని 77 వసంతాలు పూర్తి అయ్యి 78 వ వసంతంలో అడిగిడిన సందర్భంగా నేడు గురువారం ఉదయం నుంచి బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో పలు గ్రామాల్లో సర్పంచ్ లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పోలీస్, ఆరోగ్య, ఫైర్, ఎంపీడీఓ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ముఖ్యంగా పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మల్లేశ్వరం గ్రామంలో మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే బంటుమిల్లి తహసీల్దార్ భరత్ రెడ్డీ, కృత్తివెన్ను ఇంచార్జ్ తహసీల్దార్, ఆర్. ఐ శివ ప్రసాద్ స్వతంత్ర సమర యోధులకు ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం మువన్నెల జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. అలాగే బంటుమిల్లి మండలంలోని అర్తమూరు సర్పంచ్ బొర్రా రమేష్ గ్రామ సచివాలయం దగ్గర కూటమి నాయకులతో కలిసి, బ్రిటిష్ వాళ్ళ తుపాకులకు గుండెలు ఎదురొడ్డి నిలిచి, అఖండ భారతవనిని స్వతంత్ర పోరాటంలో ముందుకి నడిపిన అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించి, త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరణ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ 34 సంవత్సరాలనుండి మైనర్ పంచాయతీలకు స్వతంత్ర దినోత్సవం సందర్బంగా యిచ్చే 100 రూపాయల పండ్ నీ 10000, మేజర్ పంచాయతీ లకు యిచ్చే 250 రూపాయల పండ్ నీ 25000 పెంచిన ఘనత పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, డిప్యుటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కె దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమం లో వి. ఆర్. ఓ వేణు, పంచాయతీ అధికారిని శాంతి, ఏ. ఎన్. ఏం లు పాల్గొన్నారు. అలాగే బంటుమిల్లి లోని కొమ్మారెడ్డి పాఠశాలలో డైరెక్టర్ కిషోర్ అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి మహాత్ములకు ఘనంగా నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. అలాగే సేయింట్ జాన్స్ డైరెక్టర్ సాబు జాన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు స్వతంత్ర సమర యోధుల వేషధారణలో, భరత మాత వేషధారణలో, భారీ త్రివర్ణ పతాకాన్ని, మూడు రంగుల బేలున్స్ తో మువ్వన్నెల జాతీయ జెండా రూపంలో ధరించి బంటుమిల్లి ప్రధాన విధుల్లో వందలాది విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. యిలా రెండు మండలాల్లోని అనేక చోట్ల మువ్వన్నెల జెండాలు ఆవిష్కరణ చేసి తమ దేశ భక్తిని ప్రజలు చాటి చెప్పారు.....

## చలకాని వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక నేత భేరి



**హైదరాబాద్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక నాగోల్ శుభం కన్వెన్షన్ సెంటర్ ఫంక్షన్ హాల్ లో శ్రీమతి శ్రీ చలకాని శ్రీదేవి - చలకాని వెంకట్ యాదవ్ దంపతుల కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి అనన్య చంద్ర తో శ్రీమతి శ్రీ కంద్రు అరుణ కంద్రు ఆంజనేయులు దంపతుల కనిష్ట పుత్రుడు చిరంజీవి హేమంత్ వివాహము జరిగినది. ఈ వివాహ వేడుకలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నూతన దంపతులు ఇరువురిని ఆశీర్వదిస్తూ కలకాలం కలిసిమెలిసి ఒకరి కష్టం ఒకరు తెలుసుకొని హాయిగా జీవించాలని సమాజంలో ఆదర్శంగా బతకాలని నిండు నూరేళ్లు జీవించాలని అన్నారు. ఈ వివాహ వేడుకల్లో శ్రీ గోకుల్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నెర్సు శ్రీధర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, వికారాబాద్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు యాదయ్య యాదవ్, న్యాయవాది రవి కుమార్ యాదవ్, టీచర్ నర్సింలు యాదవ్, మాజీ మేడ్చల్ జిల్లా యాదవ సంఘం దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, చలకాన్ని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు, యాదవ సంఘం పెద్దలు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, పోలీస్ డిపార్ట్మెంట్ లోని అన్ని విభాగాల ఉద్యోగస్తులు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, అన్ని కుల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## నిరుపేద కంచంలో నిండు భోజనం వడ్డించడమే లక్ష్యం

● మమతల పందిరి సేవా సమితి సేవలు అభినందనీయం కోడేబోయిన బాబి



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో పేద ,మధ్య తరగతి పిల్లలు కోసం మమతల పందిరి సేవా సమితి సెప్టెంబర్ 15వ తేదిన నిర్వహించే నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం నిమిత్తం వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలకు పట్టు వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ అధినేత పరుచూరి రామకృష్ణ, ప్రముఖ సామాజికవేత్త, గ్రంథాలయ చైర్మన్, కోడేబోయిన బాబీ , రాయి గోపాలకృష్ణ, మోర్ల ఆంజనేయులు పాల్గొన్నారు..నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొనే అడ ,మగ పిల్లలు అందరికి పట్టు వస్త్రాలు అతిథులు చేతులు మీదుగా అందజేశారు. సేవే ప్రధాన లక్ష్యంగా మమతల పందిరి సేవా సమితి విజయవంతంగా ముందుకు సాగుతోందని 100వ శత మహోత్సవం కార్యక్రమం సెప్టెంబరు నెలలో భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు లంక రమేష్ అన్నారు.అనంతరం కోడేబోయిన బాబీ మాట్లాడుతూ లంక రమేష్ గత మూడు సంవత్సరాల క్రితం ఫేస్ బుక్ అనే సోషల్ మీడియా వేదికగా మమత పందిరి సేవా సమితి అనే గ్రూపు ఏర్పాటు చేసిన పేదవారికి సేవా చేయడం గొప్ప విషయం అని కొనియాడారు.. నిరుపేద కంచం లో నిండు భోజనం వడ్డించడమే లక్ష్యంగా కొనసాగుతున్న మమతల పందిరి సేవా సమితి సేవలు అభినందనీయం కోడేబోయిన బాబి అన్నారు పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ అధినేత పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ లంక రమేష్ చేసే సేవా కార్యక్రమాలు పలువురికి స్ఫూర్తినిస్తున్నాయని రాబోయే కాలంలో పదివేల మొక్కలు నాటడానికి, అన్నార్తులకు అన్నదానం,అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు, మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు, నిరుపేద మహిళల స్వావలంబనకు, కుట్టు మిషన్ల ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడానికి మమతల పందిరి సేవా సమితి చొరవ తీసుకోవడం అభినందనీయమని పరుచూరి రామకృష్ణ అన్నారు. అంగన్వాడీ వర్కర్లు మాట్లాడుతూ నిరుపేదలకు సేవా చేయడంమే కాకుండా మా అంగన్వాడీ పిల్లలు భోజనాలు చేసేందుకు స్టీల్ ప్లేట్స్,చెప్పులు , హోమియో మందులు ఇలా ఎన్నో రకాలుగా సాయ పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో నూతన వస్త్రాలంకరణ వేడుక జరుపుకోవాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని మా అందరికీ ఉచితంగా వేడుక చేయడం ఎంతో ఆనందంగా ఉందని లింక్ రమేష్, మమతల పందిరి గ్రూపు సభ్యులు,గ్రామ పెద్దలు అందిరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బాలబాలికలు తెలిపారు. సమితి కార్యదర్శి పునుకొల్లు తేజ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు ఆర్థిక చేయూతనిస్తున్న దాతలకు, పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు రమాదేవి, హేమలత, వీర నాగమణి , లలితకుమారి,సుహాసిని ఇందిర కుమారి,హేమలత, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అనురాగ్ లో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కాప్రా,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** కాప్రా యెల్లారెడ్డి గూడ లో కల అనురాగ్ ప్రత్యేక మానసిక దివ్యాంగుల పాఠశాలలో నేడు స్వాతంత్ర్య దినోత్సవమును ఘనంగా జరుపుకొన్నారు. ప్రొఫెసర్. డా. డి. మోహన్ కృష్ణ , (రిటైర్డ్ సూపరింటెండెంట్ గాంధీ హాస్పిటల్) ముఖ్య అతిథి గా పాల్గొన్నారు . విద్యార్థి జై గోపాల్ బృందం చే ఉదయం 9.00 గం. లకు మార్చిపాస్ట్ ద్వారా ముఖ్య అతిథి ని మరియు డా. రామ్ ని ఆహ్వానించారు. తదుపరి జాతీయ జెండా ను డా. రామ్ ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముఖ్య అతిథి,గ పాల్గొన్న ప్రొఫెసర్. డా. డి. మోహన్ కృష్ణ , రిటైర్డ్ సూపరింటెండెంట్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు దు . సాత్విక పుష్ప గుచ్ఛాన్ని ముఖ్య అతిథికి బహుకరించారు. ప్రసన్న స్వాతంత్ర్య దినోత్వాన్ని పురస్కరించుకొని ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యఅమర వీరుల త్యాగాలను గుర్తు చేసారు. తదనంతరము రమ, టీచర్ ,అనురాగ్ ప్రత్యేక మానసిక దివ్యాంగుల పాఠశాల మరియు సేవలను గురించి ముఖ్య అతిథి కి వివరించారు ఈ సందర్భముగా డా. మోహన్ కృష్ణ , పిల్లలకు , పేరెంట్స్ కు స్టాఫ్ కు స్వాతంత్ర్య దిన శుభాకాంక్షలు తెలిపారు . త్రివర్ణ పతాకాన్ని వివరిస్తూ అందులోకల త్రివర్ణ ల ప్రాముఖ్యతను పిల్లలుకు వివరించి , కల స్వాతంత్ర దిన ప్రాముఖ్యత మరియుస్వాతంత్ర వీరుల అవగాహన గురించి ప్రశ్నలద్వారా తెలుసుకొని ఈ పిల్లలకు విద్య మరియు క్రమశిక్షణ లు నేర్పుతున్న టీచర్స్ యొక్కఓర్పును ప్రశంసించారు. ఈ సందర్భముగా డా. రామ్ మాట్లాడుతూ మన స్వాతంత్ర వీరులయిన గాంధీజీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్సింగ్ అల్లూరి సీతారామరాజు లాంటి మహనీయులు త్యాగాలు , బలిదానాల ఫలితమే నేటి మన స్వతంత్ర భారతము అని తెలుపుతూ ఈ రోజు ఆ మహనీయులు అందరిని స్మరించుకోవాల్సిన సుదినమని తెలుపుతూ అందరిని స్మరించుకున్నారు. వారి స్ఫూర్తితో నేటి భారతాన్ని అందరు కలిసి సమిష్టిగా మన దేశాన్ని అభివృద్ధికి పాటుపడవలసిన ఆవశ్యకతను తెలిపారు. ఈ రోజు వివిధ వేష ధారణలో పాల్గొన్న మానసికదివ్యాంగుల ఉత్సాహాము గమనించినపుడు వారిలోని బావోద్వేగములు అందరిని ఆకట్టుకొన్నవి. తదుపరి దివ్యాంగులు కల్చరల్ ప్రోగ్రాము లో భాగంగా ప్రదర్శించిన స్కిట్, సోలో డాన్స్, గ్రూప్ డాన్సు లు అందరిని అబ్బుర పరిచాయి. డా. రామ్ మరియు డైరెక్టర్ బిందు లు గాంధీ హాస్పిటల్ రిటైర్డ్ సూపరింటెండెంట్.డా. మోహన్ కృష్ణ ని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేశారు. డా. మోహన్ కృష్ణ ,మరియు బిందు,డైరెక్టర్ పాల్గొన్న పిల్లలకు పోత్సాహక బహుమతులను అందచేశారు . అందరికి స్వీట్ మరియు కార ప్యాకెట్ లను వాలంటీర్స్ అందచేశారు . ఈ కార్యక్రమములో , తల్లిదండ్రులు, సిబ్బంది మరియువాలంటీర్లు పాల్గొన్నారు.

## కోడూరులో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**కోడూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నుండి కోడూరు ప్రధాన సెంటర్ వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ వెన్న షైనీ, ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు, ఈఓపిఆర్డి రాజనాల నాగ రేవతి, మండల విద్యాశాఖ అధికారులు రామదాసు, శ్రీనివాసరావు,ఏవో ఆకుల పాండురంగారావు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, కృష్ణా జిల్లా జనసేన కార్యదర్శి కొండవీటి సునీత, మాజీ బ్యాంక్ చైర్మన్ పూత బోయన కరుణ్ కుమార్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ పూతబోయిన సీతారత్నం సాయిబాబు, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, వైసీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, వార్డ్ మెంబర్ వెన్న ప్రసాద్, కొండవీటి వెంకట నారాయణరావు, పూతబోయిన లక్ష్మణరావు, కాగిత రామారావు, తిమ్మన శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పెడన,**ఆగష్టు** 15 (వార్తాప్రభ) : పెడన మండలం తెలుగు పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తోటమూల లోని పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గుడిసేవ రామారావు టిడిపి పతాకాన్ని మండల పార్టీ అధ్యక్షుడు శలపాటి వీర ప్రసాదులు ఆవిష్కరించారు. దేశ స్వతంత్రం కోసం మహాత్ములు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ నందమూరు మాజీ సర్పంచి పరసా రాంబాబు ఇతర నాయకులు పరస నాగరాజు ఊచా జ్వాలా బాబు చింతల వెంకటరత్నం పరసా చిన్నా కన్నెపోటి సాయి కిరణ్ యాదవ్ యరగని వీరరాఘవులు గూడవల్లి భద్రాచలం దావు శ్రీరాములు సెలపాటి పెద్ద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




వీరులపాడు మండల కేంద్రం జుజ్జూరులో ప్రెస్ క్లబ్ నందు జర్నలిస్టు మిత్రులతో కలిసి జండా వందన కార్యక్రమం నిర్వహించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వరప్రసాద్ గోపిశెట్టి
-వీరులపాడు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :



గన్నవరం పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శివప్రసాద్ బాధ్యతలు చేపట్టిన చిత్రం
-గన్నవరం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :

# తాసిల్దార్ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్, సుజాతనగర్ తాసిల్దార్ కార్యాలయంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ శిరీష జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ భారత స్వతంత్రియం కోసం కృషి చేసిన మహానుభావులను గుర్తు చేసుకొని వారి త్యాగాల ఫలితమే ఈరోజు ఫలాలు అనుభవిస్తున్నామని భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా తయారు చేయాలని అంతా కలిసి పని చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐకాంతారావు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జాతీయ జెండా ఆవిష్కరించిన బిజెపి నేత రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (వార్తాప్రభ):**78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ లోని మక్త గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. మక్త లోని ఎస్ డ్యాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో జాతీయ గీతానికి డ్యాన్స్ చేసి దేశ సైనికులకు అంకితం చేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవానుల త్యాగాలను కీర్తించారు. దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్య ఫలాలు అందించిన సమరయోధుల త్యాగలను మరువకూడదని,వారి ఆశయ సాధనకృషి చేయాలనీ బిజెపి శ్రేణులు కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాఘవేందర్ రావు,నాగుల్ గౌడ్,గుండె గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదే శివ చౌదరి



**కూకట్ పల్లి,ఆగస్టు 15(వార్తాప్రభ):**ఎస్సీ ఎస్టీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబ్జి కుమార్ 78వ స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ చేశారు. గురువారం 4పేస్ 7 వ పేస్ జాతీయ గీతాన్ని ఆలపించి మిఠాయిని మంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదే శివ చౌదరి, బచ్చు మల్లీ అసోసియేషన్ సభ్యులు మహిళా లు విజయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్ల జాతీయ జెండా జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామం లో గల కమ్యూనిటీ హాల్ ,మండల ప్రాథమిక పాఠశాలలో, గోపనపల్లి తండా ఆటో స్టాండ్, ఎన్టీఆర్ నగర్,గౌలిదొడ్డి వార్డ్ కార్యాలయం,శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ, భరతమాత చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరుకుంటూ ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ప్రతిఫలం. అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలి. అలాగే వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశ ఉన్నతికి మన వంతు కృషి చేయాలి. వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో,ఆ కలలను మనమందరం సాకారం చెయ్యాలి. ప్రపంచవ్యాప్తంగా మన దేశ కీర్తిప్రతిష్టలు పెంపొందేలా చెయ్యడం మన బాధ్యత అని మీకు గుర్తుకు చేస్తునను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ లోనీ రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు,కాలనీ వాసులకు, విద్యార్థిని,విద్యార్థులు,స్థానిక నేతలు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలల్లో పాల్గొన్న, మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్





**జవహర్ నగర్,ఆగస్టు,15:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో శాంతి కోటేష్ గౌడ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. జవహర్ నగర్ మున్సిపల్ ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలమే స్వాతంత్రం అని వారి పోరాట స్ఫూర్తితో వారి ఆశయాలతో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని అన్నారు. మహనీయులకు నివాళులర్పించారు. అనంతరంజవహర్ నగర్ పరిధిలోని బాలాజీ నగర్ హై స్కూల్ మరియు ఫైరింగ్ కట్ట హైస్కూల్లో జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్వతంత్ర యోధుల వేషధారణలతో ఉన్న విద్యార్థులను అభినందించి వారితో మాట్లాడారు. గబ్బిలాల్ పేట్ లోని అంగన్వాడి కేంద్రంలో జెండా ఆవిష్కరించి అనంతరం గర్భిణీ స్త్రీలతో మరియు చిన్నారులతో మాట్లాడి వారు తీసుకోవలసిన జాగ్రత్తల కొరకు సూచించారు. జవహర్ మున్సిపల్ పరిధిలోని పలు డివిజన్లో కాలనీలో జెండా ఆవిష్కరించి మహనీయుల కు నివాళు లర్పించి ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, కార్పొరేటర్లు ప్రేమల శ్రీనివాస్, బింగి సతీష్ లావణ్య, గొడుగు వేణు, అళగిరి చిత్ర సుబ్రహ్మణ్యం,బల్లి రోజా శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ నూరుద్దీన్ ఫారుక్, మరియు స్థానిక నాయకులు, ప్రజలు, కార్యకర్తలు విద్యార్థులు,కాలనీ అధ్యక్షులు,కమిటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమపార్జన కు అసవులుబాసిన మహనీయుల చరిత్ర భావి తరాలకు అందించాలి -కార్పొరేటర్ పూజిత గౌడ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (వార్తాప్రభ):**78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలో అనేక కాలనీ/బస్తీలలో జాతీయ జెండాను హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర వి.పూజిత గౌడ్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ వి.పూజిత గౌడ్ మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్ర్యం సాధించడం కోసం ఎందరో స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని,అనేకమంది జైలు జీవితం గడిపారని,బ్రిటిష్ వారు విధించే చిత్ర వేదనలను భరిస్తూ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల అందరికీ మనం కృతజ్ఞతతో ఉండాలని గుర్తుచేశారు,మన హృదయాన్ని కదిలించే అనేక స్వాతంత్ర పోరాట సంఘటనలను భావితరాలకు అందించేందుకు వేడుకలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,వీరేందర్ గౌడ్,కృష్ణ ముదిరాజ్,డివిజన్ నాయకులు,వార్డ్ సభ్యులు,ఏరియా సభ్యులు,బస్తి కమిటీ సభ్యులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ విగ్రహం వద్ద 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## - జెండాను ఎగరవేసిన అంతోటి నాగేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**78వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ అధ్యక్షతన గురువారం నాడు సుజాతనగర్ మండలం అంబేద్కర్ నగర్ ప్రజలు ఘనంగా నిర్వహించారు" ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ వాది, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా గౌరవ సలహాదారులు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ కొత్తగూడెం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు జెండాను ఎగరవేశారు "ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ-దేశం కోసం స్వాతంత్రం కోసం అచంచలమైన ఎన్నో ఉద్యమాలు సాగించి వారి ప్రాణాలను అర్పించి స్వాతంత్రం అందించిన మహనీయుల ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని "78 ఏళ్ల స్వాతంత్రంలో పేదలు పేదలుగానే ఉన్నారని" సమానత్వం ఇంకా రాలేదని" సమానత్వం కోసం అందరం కలిసి పోరాడాలని "ఆర్థిక రాజకీయ సమానత్వం అందరికీ దక్కినప్పుడే పూర్తిగా స్వాతంత్రం వచ్చినట్లు అని అన్నారుఈ కార్యక్రమంలో,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండే వీర హనుమంతరావు ,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు, మాదిగ ఐక్యవేదిక మండల కార్యదర్శి గుండేటి వెంకట రాములు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, ఆర్గనైజర్ సెక్రెటరీ దామెర్ల సర్వేశ్వరరావు ,సంయుక్త కార్యదర్శి సిరిగిరి రవి, ఉపాధ్యక్షులు అంకి శెట్టి రామకృష్ణ, సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు ,ప్రముఖ రాజకీయ నాయకులు గూని వీరభద్రరావు, చింతలపూడి సాయి ,చింతలపూడి కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు

# ముువ్వన్నల జెండా ఎగరవేసిన కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (వార్తాప్రభ):**78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లోని చౌరస్తా వద్ద సీనియర్ బిఆర్ఎస్ నాయకులు టీ.నర్సింలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా వద్ద జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ. ఈ సందర్భంగా జూపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు టీ. నర్సింలు,డివిజన్ అధ్యక్షులు సంతోష్, గంధం ఎర్రన్న.శంకర్ సింగ్, కాసిం యాదవ్,రాములు,మల్లేష్ యాదవ్,ప్రకాష్,మోసెస్,మల్లేష్, మహిళలు,లలిత,రాజేశ్వరి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 78 వ జాతీయ జెండా ఆవిష్కరించిన టిపిసిసి కోఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (వార్తాప్రభ):**78 వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం హైదర్ నగర్ డివిజన్ లో మన్నే బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిపిసిసి కోఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధులు చేసిన పోరాట ఫలితంగా మనకు స్వాతంత్రం దక్కింది అని అన్నారు. అనంతరం మిఠాయిలు పంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్, కృష్ణ,ఫెరోజ్, లాయక్, మోసిన్, శ్రవాణ్, తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

## హైదరాబాద్

### వికలాంగుల కాలనీలో పీపుల్స్ ఎంపవర్మెంట్ సొసైటీ వారు నిర్వహించిన ఐదు సంవత్సరాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న,

# కార్పొరేటర్ సతీష్ కుమార్, సీఐ నాగరాజు, ఎస్సై రాము,




**జవహర్ నగర్, ఆగస్టు, 15:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వికలాంగుల కాలనీలో పీపుల్స్ ఎంపవర్మెంట్ సొసైటీ వారు నిర్వహించినటువంటి ఐదు సంవత్సరాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ మునిగల సతీష్ కుమార్, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, సబ్-ఇన్స్పెక్టర్ రాము, పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సతీష్ కుమార్, మాట్లాడుతూ ఈ రోజులలో హైదరాబాద్ లో నివసించాలంటే ఒక పోటీ ప్రపంచమని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి సమయం దొరికితే డబ్బు కొరకు సంపాదన కొరకు వారి యొక్క కుటుంబం కొరకు పోటీ పడుతూ అనుక్షణం ముందుకెళ్తున్నటువంటి తరుణంలో అవన్నీ మర్చి సమాజం కొరకు సమాజంలో సేవ చేయాలనీ ఒక దృఢ సంకల్పంతో పీపుల్స్ ఎంపవర్మెంట్ సొసైటీ వారు ముందుకొస్తున్నందుకు గాను వారిని అభినందించడం జరిగింది. అలాగే ఈ యొక్క ఆర్గనైజేషన్ కి ప్రతి ఒక్క నాయకుడు గాని ప్రతి ఒక పౌరుడు గాని ఆర్థికంగా గాని లేదా మరి ఏవిధంగానైనా సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధి మేరి, సెక్రటరీ నాగలక్ష్మి, ఆర్గనైజర్స్ శ్యాంసుందర్, నరసింహ, మరియు వారి టీం, సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు. జవహర్ నగర్ ప్రజలకు కార్పొరేటర్ సతీష్ కుమార్, మరియు సిఐ నాగరాజు, ఎస్సై రాము, 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామగుండం భాయ్ బర్త్డే... ఘనంగా సేవా కార్యక్రమాలు!!

- కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న నేత రాజ్ ఠాకూర్
- అన్ని వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్
- జనగాం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నేత



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 15 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం భాయ్ బర్త్డే సందర్భంగా నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నేత జనగాం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఓసిపి ఫైవ్ గనిపై కేక్ కట్ చేసి నిరుపేదలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న నేత రాజ్ ఠాకూర్ అని కొనియాడారు. అన్ని వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అని సంతోషం వ్యక్తం చేశారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన రోజున పుట్టిన రామగుండం ముద్దుబిడ్డ మక్కాన్ దేశం గర్వించదగిన నేతగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలలో ఐఎన్టీయూసీ నాయకులు ధర్మపురి, సదానందం, కాంగ్రెస్ నాయకులు కృష్ణ, పోశం, రమేష్, మండ రమేష్, సమ్మయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహనీయుల పోరాటమే నేటి భారతదేశం!!

- ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్
- కందుల సంధ్యారాణి, బిజెపి మహిళా నాయకురాలు




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 15 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎందరో మహనీయుల పోరాటమే నేటి భారతదేశం అని అన్నారు రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ..... ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని తెలిపారు. దేశ ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ప్రపంచ దేశాలకు పోటీగా నిలుస్తున్నది అని అన్నారు.

# ఎడిటోరియల్

## ఎవరు 'పెత్తందార్లో' తేల్చేసిన చంద్రబాబు!

ఏపీలో ఈ ఏడాది జరిగిన ఎన్నికలకు ముందు పెద్ద ఎత్తున ప్రచారంలోకి వచ్చిన అంశం..పెత్తందార్లు.. పేదలు అప్పటి సీఎం వైసీపీ అధినేత జగన్.. ఈ విషయాన్ని పదే పదే చెప్పుకొచ్చారు. ఎన్నికలు పెత్తందార్లు-పేదలకు మధ్య జరుగుతున్నాయి. మీ బిడ్డ పేదల పక్షం. చంద్రబాబు సహా దుష్టచతుష్ట యం.. పెత్తందార్ల పక్షం. మీకు పెత్తందారులు కావాలా.. పేదలపక్షం ఉండే మీ బిడ్డ కావాలా? అని ఊరూవాడా ప్రచారం చేశారు. అంతేకాదు.. తన హయాంలో పేదల కోసం తీసుకువచ్చిన పథకాలను కూడా ఆయన చెప్పుకొచ్చారు.సరే.. చివరకు ప్రజలు తాము చెప్పాలనుకున్న తీర్పు.. చెప్పేశారు. కట్ చేస్తే.. గత రెండు నెలలుగా రాష్ట్రం జరుగుతున్న పరిణామాలను, ఇప్పుడు తాజాగా చోటు చేసుకున్న ఘటనను పరిశీలిస్తే.. ఎవరు పెత్తందార్లో.. ఎవరు పేదల పక్షపాతో.. టీడీపీ అధినేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు చెప్పకనే చెప్పేశారు. పింఛన్లు ఇంటింటికీ పంపిణీ చేసేందుకు గత రెండు మాసాలుగా చంద్రబాబే స్వయంగా పేదల ఇళ్లకు వెళ్తున్నారు. వారితో కలిసి టీ తాగుతూ... వారి యోగక్షేమాలు, ఆరోగ్యం గురించి వాకబు చేస్తూ.. పేదల కు భరోసా ఇస్తున్నారు. కానీ, జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఒక్క నిరుపేద ఇంటికి వెళ్లింది లేదు.కట్‌చేస్తే.. ఇప్పుడు అన్న క్యాంటీన్లను చంద్రబాబు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసింది. ఆగస్ట 15న దేశనికి స్వాతంత్ర్యం వచ్చినట్టుగానే పేదల పొట్టకు కూడా స్వతంత్రం వచ్చిందని పేర్కొంటూ గుడివాడలో చంద్రబాబు తన సతీమణితో కలిసి క్యాంటీన్‌ను ప్రారంభించారు. అయితే.. ఇక్కడ చెప్పుకోవాల్సింది.. చంద్రబాబు దంపతులు కూడా.. ఇక్కడే రూ.5 భోజనమే చేశారు. పేదవారి కోసం ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను ప్రారంభించి వెళ్లిపోతే.. చంద్రబాబును ఎవరూ ఏమీ ప్రశ్నించరు . కానీ, తానే స్వయంగాసతీసమేతంగా భోజనం చేసి.. తాను పేదల పక్షపాతి అని నిరూపించుకున్నారు.ఇక్కడే మరో కీలక విషయం కూడా ఉంది. ఆటోకార్మికులు, పారిశుద్ధ కార్మికులకు కూడా చంద్రబాబు దంపతులు స్వయంగా భోజనాలు వడ్డించడమే కాకుండా.. వారిపక్కనే నిలబడి.. వారితో ముచ్చటిస్తూ.. భోజనం చేశారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కానీ, ఇలాంటి అవకాశం జగన్ ఎప్పుడూ తీసుకోలేదు. ఏనాడూ పేదలతో కలిసి గుక్కెడు మంచినీరు కూడా తాగలేదు. ఈ పరిణామాలను చూసిన వారు.. ఎవరు పెత్తందారులో చంద్రబాబు చెప్పకనే చెప్పారని అంటున్నారు.

## పదో తరగతి విద్యార్థులకు నగదు బహుమతి అందించిన బొమ్మిన కోటేశ్వరరావు



**రెడ్డిగూడెం ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రెడ్డిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా 2024 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా 15 వేల రూపాయలు రెండో బహుమతి 10 వేల రూపాయలు మూడో బహుమతి కింద ఎనిమిది వేల రూపాయలను విద్యార్థులకు అందజేసిన బొమ్మిన కోటేశ్వరరావు అందజేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం రెడ్డిగూడెం హైస్కూల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతి అందజేసే కార్యక్రమం చేపడతానని కాబట్టి పిల్లలందరూ పోటీగా చదివి పదో తరగతిలో ఉత్తీర్ణులు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి జానలపాటి వేణుగోపాల్ రెడ్డి స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ నమ్మిక శోభన్ బాబు మరియు హై స్కూల్ హెడ్మాస్టర్ ధర్మశీల రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మల్లాది రాణి మరియు రెడ్డిగూడెం ఉపసర్పంచ్ కొండపల్లి బాబు ,చాట్ల చందా ,మల్లాది పోతురాజు , మరియు తదితర నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఘాట్ రోడ్ లోని ఓం- టర్నింగ్ వద్ద దేవస్థానము వారు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమమునకు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్ రామరావు పాల్గొన్నారు. అనంతరం కార్యనిర్వహణాధికారి శ్రీ అమ్మవారి, భారతమాత, జాతిపిత మహాత్మాగాంధీ వారి చిత్ర పటాలకు ఆలయ అర్చకుల, వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య పూలు, పండ్లు సమర్పించి పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ పి ఎఫ్ సిబ్బంది, హెూం గార్డ్స్ మరియు దేవస్థాన రక్షణ సిబ్బంది వారి గౌరవ వందనము అందుకుని, ఈవో జెండా వందనము జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొని జాతీయ గీతములు ఆలపించారు. తదనంతరము స్వాతంత్ర దినోత్సవ విశిష్టత గురించి, స్వాతంత్రోద్యమ నాయకుల గొప్పదనం గురించి కార్యనిర్వాహనాధికారి ప్రసంగించారు. అనంతరం చిన్నారులకు, దేవస్థానము సిబ్బందికి, ఎస్ పి ఎఫ్ వారికి భక్తులకు కార్యనిర్వహణాధికారి వారు అమ్మవారి లడ్డు ప్రసాదం, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమములో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, వైదిక సిబ్బంది, వేదపండితులు, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీరు వార్లు, సహాయ కార్యనిర్వహణాధికారులు, పొలిసు సిబ్బంది, ఇంజినీరింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది మరియు ఇతర దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాంజలి లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ విద్యాంజలి హై స్కూల్ వించిపేట, ఆవరణలో గురువారం శ్రీ విద్యాంజలి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ చిన్న చిన్న దేశభక్తికి సంబంధించినటువంటి నాటికలు వేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్ ఏ ఖదీర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించినటువంటి ఆటల పోటీల్లో ఆ బహుమతులు అందజేయడం జరిగింది. భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే విధంగా తమ స్కూల్లో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నట్లుగా అలాగే దేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టిన దేశ నాయకుల్ని స్మరించుకుంటూ గురువారం స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలియజేశారు. అదేవిధంగా స్వతంత్ర పోరాటంలో తమ జీవితాలను ప్రాణాలను అర్పించినటువంటి ఎందరో మహనీయులు గాంధీజీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ, సుభాష్ చంద్రబోస్ అలాగే అల్లూరి సీతారామరాజు వంటి దేశ నాయకులు చరిత్రను స్మరించుకుంటూ దేశ స్వాతంత్ర చరిత్రను పిల్లలకి సవివరంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు వివరించారు .చివరిగా విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో టీచర్లు సుధీర్ , నాగమణి , శాలిని, రేష్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహనీయుల ప్రాణత్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఎంపి కార్యాలయంలో ఘనంగా పంద్రాగష్టు వేడుకలు
- జాతీయ పతాకం ఎగరవేసిన ఎంపి కేశినేని శివనాథ్




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బ్రిటీష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎంతో మంది మహనీయులు ప్రాణ త్యాగం చేశారు. వారి త్యాగపూరితమైన పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ భవన్ ఆవరణలో ఎంపి కేశినేని శివనాథ్ జాతీయ పతాకాన్ని ఎగరవేసి ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశ ప్రజలందరూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావటంతో ఎంతో సంతోషంగా వుందన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రజల్లోని దేశభక్తి మాత్రమే కాదు భారతీయుల ఐక్యత, శక్తిని ప్రపంచానికి తెలియజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు , కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి , టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్ బేగ్, ఎరుబోతు రమణారావు, మాదిగాని గురునాథం , పుల్లగూర చరణ్ సాయి యాదవ్ , పీతా బుజ్జి గారు, కొణిజేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జి.బి.కె.ఆర్. జిల్లాపరిషత్ హైస్కూల్ నందు ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

- ప్రధానోపాధ్యాయుడు బుజ్జయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలు
- జాతీయ జెండా ఆవిష్కరించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మంచికలపాటి మోహన్



**సంగం, ఆగస్టు 15 (వార్తాప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండల కేంద్రంలోని జిబికేఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయుడు బుజ్జయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యా కమిటీ చైర్మన్ మంచికలపాటి మోహన్ పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంకు మేనేజర్ అంబేద్కర్ వసతి దీవెన కింద 5,6,7 తరగతుల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆత్మకూరు నియోజకవర్గ ఆర్యవైశ్య సంగం నాయకులు గునుపూడి గిరిబాబు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా శివాజీ సెంటర్ యూత్ ఆధ్వర్యంలో ధాత కాకు మధన్ కుమార్ యాదవ్ బహుమతుల కొరకు పాఠశాలకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తిరమనతిప్ప కి చెందిన ధాత చెన్నయ్య పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సంగం కెనరా బ్యాంక్ మేనేజర్, దాతలు గునుపూడి గిరిబాబు, కాకు మధన్ , చెన్నయ్య లు పాల్గొన్నారు.

## చిట్టినగర్ (కొత్త అమ్మవారి) శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి గుడి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ నగరాల మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కళ్యాణ మండపం పై భాగంలో మువ్వన్నెల జాతీయ పతాకాన్ని దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు తో జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి శీరం వెంకటరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరగంజి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసి కంటేటేశ్వరుడు, ఈది ఎల్లారాజారావు, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన వెంకట ధర్మారావు, శ్రీమతి పణుకు రమా, కామందుల నరసింహారావు మాజీ సభ్యులు మజ్జి సాంబశివరావు, పొట్నూరి సింహాచలం మరియు శాశ్వతసభ్యులు బాయన అచ్యుతరావు, బెవర శ్రీనివాసరావు, ఇల్లిపిల్లి మూర్తి, ఈది దినేష్ దేవస్థానం అటెండర్ పోతిన పోతిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పటల్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి ఆగస్టు 15 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం ప్రభుత్వ వైద్యశాల లో నిరుపయోగంగా ఉన్న పాత భవనాన్ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తన సొంత నిధులతో మరమ్మత్తులు చేయించి ఆ భవనాన్ని ఓపి బ్లాక్ గా మార్చి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గత పాలకుల నిర్లక్ష్యానికి గురై ఉన్న పాత భవనాన్ని పేద ప్రజలు ప్రభుత్వ వైద్యశాలకు రావాలంటే సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తక్షణ చర్యలు తీసుకున్నందుకు కనిగిరి ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు కృషి చేస్తున్నామని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.

## మితిమీరిన అతివేగం...... మృత్యువుతో పోరాటం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వతంత్ర దినోత్సవం రోజున వూరంతా పండుగ చేసుకొంటుండగా ఓ కుటుంబ మాత్రం దేవుడా దేవుడా మావాడ్ని బతికించు అంటూ క్షణం క్షణం కాలాన్ని భారంగా గడపాల్సిన పరిస్థితి నెలకొంది. మితిమీరిన అతివేగం ఓ వ్యక్తి మృత్యువుతో పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గురువారం ఉదయం కొత్తూరు తాడేపల్లి రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదం చూపరుల హృదయాలని కలచివేసింది. జక్కంపూడికి చెందిన సత్రం గిరీష్ (25)అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై వై వి అర్ ఎస్టేట్ సర్కిల్ వైపు మితిమీరిన అతివేగంతో దూచుకొస్తున్నాడు. అదే సమయంలో అంబాపురానికి చెందిన పైలా కరుణాకర్ (35) ద్విచక్ర వాహనంపై విజయవాడ వైపు వస్తుండగా కరుణాకర్ వాహనాన్ని గిరిష్ ఓవర్ టేక్ చేయబోయాడు. ఈ క్రమంలో ముందున్న కరిణాకర్ వాహనం సైలెన్సర్ గొట్టానికి తగిలిన గిరీష్ వాహనం అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో గిరీష్ కి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న వై వి రావు సర్కిల్ వద్ద విధుల్లో వున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే 108 అంబులెన్స్ కి సమాచారం అందించారు. అలాగే కొత్తపేట పోలీసులకు సమాచారం అందించారు. ఐతే ఈ ప్రమాదంలో పైలా కరుణాకర్ కంటే ప్రమాదానికి కారణమైన గిరీష్ పరిస్థితి విషమంగా ఉంది. కేసును కొత్తపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సంగం సర్కిల్ పోలీస్ స్టేషన్లో స్వాతంత్ర్య వేడుకలు

- నూతనంగా సంగం సీఐ బాధ్యతలు చేపట్టిన వేమారెడ్డి
- బదిలీపై వెళ్తున్న సిఐ రవి నాయక్ ను ఘనంగా సత్కరించిన పోలీస్ సిబ్బంది
- ఎస్సై నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**సంగం, ఆగస్టు 15 (వార్తాప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండల కేంద్రంలోని సంగం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ వేమారెడ్డి, బదిలీ అయిన సీఐ రవి నాయక్ తో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు ఎంతోమంది మహానుభావులు ప్రాణ త్యాగం చేసి మనకు ఆ స్వాతంత్ర ఫలాలను అందించారు కావున ఈరోజు మహాత్ముల గురించి వారిని స్మరించుకొని వారి ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని వారు అన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో ఎస్సై నాగార్జున రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## కనిగిరి పట్టణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర








**కనిగిరి ఆగస్టు 15 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి సారధ్యంలో 200 జాతీయ జెండాలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో, బాలికల ఉన్నత పాఠశాలలో, ఎంపీడీవో కార్యాలయంలో , అమరావతి గ్రౌండ్స్ లో జాతీయ జెండాలను ఎగురవేశారు. టీం ఉగ్ర, జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బహుమతులు అందజేశారు. కనిగిరి పట్టణంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో కోలాహలంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో వేషధారణలతో సెయింట్ మార్క్స్ స్కూలు చిన్నారులు



**కనిగిరి ఆగస్టు 15 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ పాఠశాలలలో ప్రైవేటు స్కూల్స్ లో త్రివర్ణ పతాకాలు ఎగుర వేశారు. పట్టణంలోని సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం స్కూలు కరస్పాండెంట్ యం జయ కుమార్ సారధ్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని యం జయ కుమార్, సిబ్బంది ఎగురవేసి వందనాలు సమర్పించారు. చిన్నారులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ వివిధ వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు.

# ఏపిఆర్డి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ

**పొదలకూరు ఆగష్టు 15 (వార్తాప్రభ)** మండలంలోని అమ్మవారిపాలెం ఉన్నత పాఠశాలలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏపిఆర్డి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం సామాజిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.విజయ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఆర్.సురేష్ ఎంపిటిసి సభ్యులు కె.సుబ్బా నాయుడు స్థానిక టిడిపి నాయకులు గిరినాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపిఆర్డి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆ పాఠశాల లో చదివి టాపర్ గా నిలిచిన ఎన్. పల్లవిని సన్మానం చేసి 2000 రూపాయలు నగదు బహుమతి అందజేశారు. అనంతరం బలిజ సేవా సమితి ఆధ్వర్యంలో జి.సాయి లోకేష్ పి.శివనారదాసు రవిలు ఆ ఉన్నత పాఠశాల లో చదివి నాలుగవ టాపర్ గా నిలిచిన ఎం.సౌమ్యను సన్మానించి15000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఏపిఆర్డి ఆర్గనైజేషన్ స్టేట్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ తో ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని వినయ విధేయతల తో పాటు గౌరవ మర్యాదలు ప్రతి ఒక్కరు కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయులు పెద్దవారి పట్ల గౌరవం ఉన్న ప్రతి విద్యార్థి మంచి స్థాయికి వెళతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఏపిఆర్డి ఆర్గనైజేషన్ ఒంగోలు జోనల్ కోఆర్డినేటర్ సిహెచ్ హజరత్తయ్య సిబ్బంది సిహెచ్ వాసు ఎన్. వెంకటేశ్వర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ విజేతలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పొదలకూరు ఆగష్టు 15 (వార్తాప్రభ)** స్థానిక పొదలకూరు శ్రీ విజేత స్కూల్ నందు 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాడెంట్ గంగవరపు కామాక్షి జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేవి పాఠశాలలేనని పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు దేశ భక్తిని పెంపొందించుకోవాలని ఆమె తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో విద్యార్థులు వివిధ రకాల దేశానికీ స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయుల వేషధారణలు చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలను చూపరులను యంతగానో ఆకర్షించాయి. తరువాత విద్యార్థులందరికీ స్వీట్స్ పంచి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు జె.మాల్యాద్రి ఎమ్.ఈశ్వరరెడ్డి ఎస్డీ.అబిద్ ఎమ్ క్రాంతి కుమార్ ఎస్కే .అస్సాన్ పి.శివ శంకర్ టి.సుష్మిత ఎ.ఇందిర ఎస్.మౌనిక టి.ధనలక్ష్మి టి.హైమావతి ఎస్కే రేష్మ ఎన్ దివ్య ఆర్.సుమ కె.సంధ్య కె.మంజుల కె.కావ్య ఎం.అఖిల పాల్గొన్నారు.

# పలు పాఠశాలల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చేజర్ల ఆగష్టు 15 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని లుంబిని విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. విధ్యార్థులు స్వాతంత్ర్య సమరయోదులను గుర్తుచేసుకునేలా వారి ప్రసంగాలను ఉపన్యా సించారు. అలాగే జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మాముదూరులో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా 150 అడుగుల భారతదేశ జెండాను మరియు భరతమాత గాంధీజీ సుభాష్ చంద్రబోస్ అల్లూరుసీత రమరాజు వేషధారణ లతో గ్రామం మొత్తం ఊరేగించడం తో పాటు గ్రామం మధ్యలో భారతదేశ పటం ఆకారంలో విద్యార్థులు నిలబడిన తీరు ప్రత్యేక ఆకర్షణగా కనపడింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు వై.శ్రీనివాసులు మరియు పి.ఏలియా మిగిలిన ఉపాద్యాయులు పాల్గొన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన -ముప్పు శ్రీనివాసరెడ్డి




**కీసర/నాగారం, ఆగస్టు,15:(వార్తా ప్రభ)**78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేలా చూస్తాం

## - అక్కల రామ్మోహనరావు (గాంధీ).



**రెడ్డిగూడెం ఆగష్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వాతంత్ర్య ఫలాలు అర్హులైన వారందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జీ అక్కల రామ్మోహనరావు (గాంధీ) అన్నారు. రెడ్డిగూడెం జనసేన పార్టీ మండల కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు . అనంతరం జనసేన మండల అధ్యక్షుడు చాపలమడుగు కాంతారావు అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో రామ్మోహనరావు (గాంధీ) మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా , ఉన్నతమైన భావజాలం కలిగిన పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానిగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఉపాధి కూలీలకు నెలకు 25 రోజులు పని కల్పించడం, యువత పలు కంపెనీల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఏదైతే కోరుకున్నారో అది తమ ప్రభుత్వం తప్పక చేసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్రాల్లో ఉన్న ఎన్డీఏ కూటమి పార్టీల సమన్వయంతో ఖచ్చితంగా ప్రజల మన్ననలు పొందుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, జనసేన పార్టీ మైలవరం మండలం అధ్యక్షుడు శీలం బ్రహ్మయ్య, రెడ్డిగూడెం మండల ఉపాధ్యక్షులు పాములపాటి సుందరరామిరెడ్డి, నాయకులు క్రాంతిబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# పలు చోట్ల ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అనుమనముద్రంపేట ఆగస్టు 15 (వార్తాప్రభ)** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలల్లో సచివాలయాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పేట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీ రామకృష్ణ ఎంపీడీవో కార్యాలయం వెలుగు కార్యాలయాల్లో ఎంపీపీ బి పద్మజా రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే బీసీ బాలుర హాస్టల్లో వార్డెన్ షేక్ గౌస్ బాషా ఎంఆర్సి భవనంలో ఎంఈఓ సాయి ప్రసాద్ పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రసాద్ రెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ నిరంజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు సురేష్ బాబు జ్యోతిరాణిలు ఏఎస్ పేట లోని శ్రీ హజరత్ ఖాజా నాయక్ రసూల్ వారి దర్గాలో షేక్ మహమ్మద్ హుస్సేన్ జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే గ్రామ సచివాలయాల్లో సర్పంచులు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల గురించి వివరించారు ఠాగూర్ పాఠశాలలో హెచ్ ఎం కే దొరస్వామి రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు పలు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు పలు వేషధారణ లో అలరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో సి శ్రీనివాసులు ఏపిఎం సతీష్ డిప్యూటీ తాహసిల్దార్ వెంకటేశ్వర్లు ఆర్ఐ రవి తదితరులు పాల్గొన్నారు.



# పండ్ల మొక్కలు నాటిన డిఎస్ఆర్ గ్రూప్ ప్రతినిధులు



**గోనెగండ్ల.ఆగస్టు 15.(వార్తాప్రభ ప్రతినిధి) :**గురువారం నాడు డిఎస్ఆర్ గ్రూప్ వారు ఆగస్టు 15వ తేదీని పురస్కరించుకుని 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ శుభ సందర్భంగా డిఎస్ఆర్ గ్రూప్ అధినేత ఎండి డాక్టర్ సుధాకర్ గారి పిలుపు మేరకు రీజనల్ మేనేజర్ ఎం.రాజశేఖర్ గారు దైవందిన్నె గ్రామంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ శుభ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సీతాఫలం చెట్లు,మామిడి చెట్లు, దానిమ్మ చెట్లు,సపోటా చెట్లు, వంటి వివిధ పండ్ల చెట్లు మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఆర్ గ్రూప్ రీజినల్ మేనేజర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ మన దేశ స్వాతంత్రం కోసం ఎందరో వీరులు ప్రాణ త్యాగం చేసి పోరాటాలు చేసి మన దేశానికి స్వాతంత్రం తెచ్చారని, అటువంటి మహావీరులను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. స్వాతంత్ర దినోత్సవం నాడు సీతాఫలం చెట్లు,మామిడి చెట్లు, దానిమ్మ చెట్లు, సపోటా వంటి వివిధ పండ్ల చెట్లు మొక్కలు నాటే మంచి కార్యక్రమును 2022,2023లోను, ప్రారంభించడం జరిగిందని,ఆ మంచి కార్యక్రమంను ఈ సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం నాడు కొనసాగిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలలో నలుమూలల యందు కంపెనీ ఎండి అయిన శ్రీ తాళ్లపాటి సుధాకర్ గారి ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. ప్రకృతి మరియు పచ్చని భవిష్యత్తు ప్రజలందరికీ కావాలంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకృతి పచ్చని భవిష్యత్తు కోసం డిఎస్ఆర్ గ్రూప్ వారు చేపట్టిన ఇటువంటి మంచి కార్యక్రమానికి సహకరించిన ఉద్యోగులు, డీలర్లు,పంపిణీ దారులు, విద్యార్థులు,స్థానిక నాయకులు,స్థానిక గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ డీలర్స్ వీరేష్,నాగేష్, డి ఎస్ ఆర్ గ్రూప్ ప్రతినిధులు నర్సప్ప, హనుమంతు,భరత్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డాన్ బోస్కో లోఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**ఇబ్రహీంపట్నం ఆగస్టు 15(వార్తా ప్రభ ప్రతినిధి):–** గుంటుపల్లి డాన్ బోస్కో స్కూల్ లో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కనుల పండుగల జరిగాయి. స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఫాదర్ జోష్ జాతీయ జండాను ఎగురవేశారు. ఫాదర్ జోష్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వాతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఎంతో మంది త్యాగధనుల పోరాట ఫలితమే నేడు స్వేచ్ఛ, సమనత్వా నికి కారణమని పేర్కొన్నారు. విద్యార్థులు స్వతంత్ర ఉద్యమ చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. చిన్నారులు వివిధ వేషధారణలో వేసిన నృత్యాలతో సందడి వాతావరణం నెలకుంది. విద్యార్థులు పాడిన పాటలు ఆలోచింపజేశాయి. జాతీయ నాయకుల వేషధారణతో చిన్నారులు వేసిన నృత్యం అక్కటుకుంది. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో ఘనంగా 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వలిగొండ: ఆగస్టు 15(వార్తా ప్రభ ప్రతినిధి):–**మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక ఎస్సై డి మహేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పోరాట ఫలితమే మన భారత దేశ స్వాతంత్రమని అలాంటి మహానుభావులను భారతదేశ పౌరులు ఎప్పటికీ మరువకూడదు వాళ్ల సేవలను అందరం కొని ఆడాలని వాళ్ళ ప్రాణ త్యాగ ఫలితమే ఈరోజు 78వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు భారతదేశంలో కుల మాతభేద విభేదాలు లేకుండా అందరం కలిసికట్టుగా ఉంటూ భారతదేశం ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని గర్వ కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్,హోంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## సమగ్ర శిక్ష శకటానికి ప్రథమ బహుమతి



**మచిలీపట్నం ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మచిలీపట్నం గురువారం పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు ఘనంగా నిర్వహించారు. గనుల భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర ప్రజాప్రతినిధుల కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాల అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి అభివృద్ధి గురించి మంత్రి వివరించారు. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరల నియంత్రణకు రైతు బజార్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శకటాల ప్రదర్శనలో సమగ్ర శిక్ష శకటానికి ప్రథమ బహుమతి లభించింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకుని గురువారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, ఏపీ మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ లతో కలసి ప్రదర్శనను తిలకించారు. శకటాల ప్రదర్శనలో పాఠశాల విద్య సమగ్ర శిక్షకు ప్రథమ బహుమతి లభించగా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)కు ద్వితీయ, జిల్లా వ్యవసాయ శాఖ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలు సంయుక్తంగా తృతీయ బహుమతుల్ని పొందాయి. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పెడన శాసనసభ సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా), జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్ష, మత్స్య, పోలీస్ శాఖలు అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో శకటాలను ప్రదర్శించాయి.

# బిజెపి ఆధ్వర్యంలో పంద్రా ఆగస్టు వేడుకలు





**ఇబ్రహీంపట్నం ఆగస్టు 15(వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలోని బిజెపి మండల కార్యాలయంలో మండలా అధ్యక్షుడు పయ్యావుల రాము ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి నూతల పార్టీ బాల కోటేశ్వరరావు పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్యత భారతదేశం యొక్క గొప్పతనం అని, ప్రధానిగా మోడీ ఆధ్వర్యంలో దేశం అద్భుతాలు సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు జయలక్ష్మి, కూటమిన్ నేతలు పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ కొండపల్లి కృష్ణచేతన్ స్కూల్ జరిగిన కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మంచి గా చదువుకొని మీరు కూడా డాక్టర్స్ గాను,లాయర్స్ గాను,టీచర్స్ గాను సమాజానికి మంచి చెయ్యాలని తెలియజేసారు, ఆర్ఎస్ఎస్ ఆరోగ్యాభారతి ద్వారా పిల్లలకు మెడికల్ కిట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మల్లికార్జునరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి బొగవల్లి శ్రీధర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు పసుపులేటి రఘురాముడు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మారాసు కృష్ణమోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవ అవార్డు అందుకున్న తాహసిల్దార్ పి శ్రీనివాస్

**వలిగొండ: ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జిల్లాల్లో పలు విభాగాల్లో పనిచేస్తున్న పలువురికి ఉత్తమ సేవ పత్రాం అవార్డు అందచేశారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున వలిగొండ తాహసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి కి ఉత్తమ సేవా ప్రశంసా పత్రం కలెక్టర్ హనుమంత్ జండగే చేతుల మీదుగా వారు అవార్డు అందుకున్నారు. ఈ నిస్వార్థంగా చేస్తున్న సేవలని గుర్తించిన అవార్డు అందుకుంటున్న సందర్భంగా సంతోషంగా ఉందని ఇలాంటి సేవలు ఇంకా చేస్తామని అన్నారు.



# టీడీపీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 15 (వార్తా ప్రభ ప్రతినిధి):–** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు. ఆర్టీసి డిపో మరియు ఆటో స్టాండ్ కొండపల్లి రాజీవ్ నగర్ లో ఏర్పాటు వేడుకల్లో పాల్గొని చేసిన జాతీయ జెండా ఎగరవేశారు. స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయన చిట్టి బాబు, మండల పార్టీ అధ్యక్షులు రామినేని రాజశేఖర్, కౌన్సిలర్ పులి అరుణ కుమారి, చుట్టుకుదురు శ్రీను, చెన్నుబోయిన చిట్టి బాబు, రామినేని రాజా, కొత్తపల్లి ప్రకాష్, గౌర శ్రీను పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో చుట్టుకుదురు శ్రీనివాసరావు పుట్టలమ్మ గట్టు క్వారీ రోడ్ ,పుట్టల్లమ్మ గట్టు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవం యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఎంతోమంది మహానుభావుల ప్రాణత్యాగాల ఫలమే ఈ స్వాతంత్రం వచ్చిందని, ఆ మహానుభావులు అడుగుజాడల్లో మీరు నడుస్తూ, ఉపాధ్యాయులను, పెద్దలను గౌరవించాలని తెలిపారు.

# మూలపాడులో తాగునీటి పైపు లైన్ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 (వార్తా ప్రభ ప్రతినిధి):–** మూలపాడులో తాగునీటి పైపులైన్ ను ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు గురువారం ప్రారంభించారు. మూలపాడు పంచాయతీ పరిధిలో ప్రజలు తాగునీటి కోసం జాతీయ రహదారి దాటాల్సి వస్తుందని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తాగునీటి పైపులైను ఏర్పాటు చేయాలని సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కు విజ్ఞప్తి చేశారు. ఆ సమయంలో ఆయన పైపులైన్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం పైపులైన్ ఏర్పాటు చేసి హామీని అమలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతల భూలక్ష్మి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ గరికపాటి శ్రీదేవి, టీడీపీ సీనియర్ నాయకుడు గరికపాటి శ్రీనివాసరావు, మండల ఐ టీడీపీ కో–ఆర్డినేటర్ మూరకొండ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం , 126 డివిజన్ జగద్గిరిగుట్టలో గల వివిధ కాలనీలలో 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా స్వతంత్ర సాధన కోసం పోరాటం చేసిన అమరులను గుర్తు చేస్తూ అమరుల యొక్క త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల నాయకులు , కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## వేడుకలలో పాల్గొని జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి, చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 15 (వార్తాప్రభ) :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లో గురువారం 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొని జెండాను ఎగురవేసి అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ప్రభాకర్ రెడ్డి, రాజు, మధు, అరవింద్, నాగదీప్ గౌడ్, నార్లకంటి దుర్గయ్య, సాయిలు,బన్వర్ లాల్ చౌదరి,వర్మ, శివ,శ్యామ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద నగర్ డివిజన్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి ఆగస్టు 15, (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రోడ్ నెంబర్ 2 సప్తగిరి కాలనీ 602 బూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు మరియు నరసింహ చారి, సుదర్శన్ రావు, రవిశంకర్, మనోజ్ కుమార్, పర్వతాలు మహిళా మోర్చా లలిత రెడ్డి, మమత, మరియు స్థానికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశ, రాష్ట్ర అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి- శాసనసభ్యులు ఆరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (వార్తాప్రభ):** మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవము సందర్బంగా జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి,జెండావందనం సమర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ భారత దేశ,తెలంగాణ రాష్ట్ర,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,అనాధికారులకు,పాత్రికేయ మిత్రులకు 78 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పించారు. ప్రజాభివృద్దే కేంద్ర బిందువుగా, ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా సీఎం రెంవత్ రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారు అని,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని,ప్రతి సంక్షేమ పథకం పేదవారికి చేరినప్పుడే నిజమైన స్వాతంత్రంఅని.ప్రభుత్వ పథకాలను తీసుకువచ్చే ముందు పేద ప్రజలను గుర్తుకు తెచ్చుకోవాలని మహాత్మాగాంధీ చెప్పారు. అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొనడం జరిగినది,యువత మంచి స్ఫూర్తిదాయకమైన ఆలోచనలతో,గొప్ప గొప్ప లక్ష్యాలతో ముందుకువచ్చి దేశ ,రాష్ట్ర,ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపునివ్వడం జరిగినది,ప్రజా పాలన దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. ఎందరో మహానుభావుల త్యాగపలం స్వతంత్ర భారతం అని,మహానియులను స్మరించుకోవడం మన విధి అని,ఈ నెల ఆగస్ట్ 15 న ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగురవేసి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగాఇంటి ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగురావేసి, స్వతంత్ర భారత కీర్తిని నలుదిశలా చాటాలని, అన్నారు. స్వతంత్ర పోరాట యోధులను స్మరిస్తూ,వారి స్ఫూర్తిని ముందుకు తీసుకోని వెళ్లాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి దిశగా మన భారత దేశం అడుగులు వెయ్యటంలో ప్రతి భారతీయుని పాత్ర ఉండాలని అన్నారు. ఏ దేశమేగిన,ఎందు కాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని అనే విషయాన్నీ ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని భారతదేశ ఖ్యాతిని పెంచాలని కోరారు. సర్వమత సమ్మేళనంగా ముందుకు భారతీయులు కదిలి,దేశ అభివృద్ధికి తోడ్పాడాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల సేవలు చిరస్మరణీయం

## – పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (వార్తాప్రభ):** దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన సమరయోధుల సేవలు చిరస్మరణీయమని వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు .గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బస్తీ కమిటీ ఆలయ కమిటీ సభ్యులతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి బస్తీలోని రోడ్ నెంబర్ 01 లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చంద్రారెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను విద్యార్థులకు వివరిస్తూ దేశ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం పంచుకోవాలని సూచించారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పండుగ వాతావరణంలో ప్రపంచం మొత్తం దేశం వైపు చూసేలా చేసుకోవడం భారత దేశ ప్రజలకు మాత్రమే సాధ్యమన్నారు. ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరై జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన క్రీడలు, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు చంద్రారెడ్డి చేతుల మీద బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ నాయకులు కె.వి .రాజు. ధర్మారావు, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, రాంరెడ్డి ,కిరణ్, రామకృష్ణారెడ్డి, అనంత రాములు, కన్నారావు, కనకా రెడ్డి ,చంద్రయ్య ముత్యంవెంకట్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సాంబశివుడు ,వనం ఆంజనేయులు , యాదగిరిమేస్త్రి, కనకయ్య, గజేందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బాల్రెడ్డి హనుమంత రెడ్డి, పండు గౌడ్ ,శివ కుమార్, నరసింహ ,రాజిరెడ్డి, జె శంకర్ రెడ్డి సంపత్ రెడ్డి యాదగిరి ప్లంబర. శంకర్ రెడ్డి,రుణ లక్ష్మి సులోచన కల్పన మనమ్మ లావణ్యతదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అత్యంత ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్ ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)..** తెలంగాణ రాష్ట్రంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా జరిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ తను నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘాల సమాఖ్య చేనేత ,చేనేత జౌళి శాఖ, తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థలలో జాతీయ జెండాలను ఎగరవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఎందరెందరో మహానుభావులు త్యాగాలు చేశారన్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు జైలుకు వెళ్లారు వారి అకుంఠిత దీక్షల వల్ల దేశ స్వతంత్రం లభించింది అన్నారు. ఈనాడు ప్రజలు సంతోషంగా స్వేచ్ఛగా ఉండగలుగుతున్నారని అన్నారు. త్యాగ ధనుల స్ఫూర్తిని తీసుకుని యువకులు ముందుకు వెళ్లాలని శైలజ రమయ్యార్ అన్నారు ఈ కార్యక్రమాల్లో తెలంగాణ చేనేత సంఘాల సమాఖ్య జీఎం ఫైనాన్స్ రఘునందన్ రావు, ఓ ఎస్ డి మార్కెటింగ్ రతన్ కుమార్, యూనియన్ నాయకులు సుధాకర్ రెడ్డి ,విజయ్, పి ఎ సతీష్ తో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రముఖ కాంగ్రెస్ నాయకులు తక్కెళ్ళ రామ్మోహన్ రావు, తెలంగాణ రాష్ట్ర మేదర సంఘ అధ్యక్షులు పేరసాని బాలరాజు, ప్రముఖ వ్యాపారస్తుడు పేరసాని రజనీకాంత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ఆదరణ పొందుతూ అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో కంటే పలు పెద్దపెద్ద పరిశ్రమలు తెలంగాణలో స్థాపించబడి యువతను ప్రోత్సహిస్తుందన్న ఆశాభవాన్ని వారు వ్యక్తం చేశారు.

# ఇబ్రహీంపట్నం లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 15 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్సై అనూష కౌన్సిలర్ పులి అరుణకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జెండాను ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక చైతన్య స్కూల్ విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో పోరాట యోధుల త్యాగఫలంతో స్వాతంత్ర్యాన్ని సాధించుకుందామని, ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవిస్తూ, బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని తెలిపారు.

**విద్యార్థులకు జామెట్రీ బాక్సులు, మిఠాయిలు పంపిణీ**

కొండపల్లి శ్రామిక నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో – ఆర్డినేటర్ బొలియశెట్టి శ్రీకాంత్ హాజరయ్యారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 170 మంది విద్యార్థులకు తనవంతుగా జామెట్రీ బాక్సు లు (పెన్, పెన్సిల్, స్కేల్, రబ్బరు), మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పలుచోట్ల జాతీయ జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 15 (వార్తాప్రభ):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్,మాధవ హిల్స్, అంజయ్య నగర్,సిద్దిక్ నగర్, బంజారా నగర్,రాజీవ్ నగర్ వడ్డర బస్తీ,ఓల్డ్ పీజేఆర్ నగర్, మార్తాండ్ నగర్,హనీఫ్ కాలనీ, శ్రీనివాస కాలనీ,సఫారీ నగర్ కాలనీలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులు,ప్రజలతో కలసి జాతీయ జెండాను ఎగురావేసి వందనం గావించారు. అనంతరం ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, మిఠాయిలు తినిపించారు.

# త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి.



**కూకట్ వల్లి, ఆగస్ట్ 15 (వార్తాప్రభ):** పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయం వద్ద 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మనం ఇంత సంతోషంగా, స్వేచ్ఛగా ఉన్నామంటే అలనాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలితమే అని అన్నారు. భారతీయులం ప్రతీ ఒక్కరం వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి హనుమంత రెడ్డి,మాయ రాజయ్య, గడ్డం రాజేశ్వర్ రెడ్డి,దొడ్ల రామిరెడ్డి చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,మారేళ్ల శ్రీనివాస్,ఎడ్ల సంపత్ రెడ్డి,వావిళ్ళ బుగ్గయ్య,తడికల రాజిరెడ్డి,డాకురి అక్కి రెడ్డి,ముత్యం వెంకట్ రెడ్డి,రాజనర్సింహ రెడ్డి,మాయ బాలనర్సయ్య,శరత్ రెడ్డి,ఆడెపు ప్రభాకర్,రొండ్ల రవీందర్ రెడ్డి,కృపాల్ రెడ్డి,రమేష్ గుప్త, మోహన్ రెడ్డి,వీరన్న,సాయి బాబ, మల్లేష్ యాదవ్,రాజిరెడ్డి,యాదగిరి వడ్డెర,రొండ్ల మహేందర్ రెడ్డి,మల్లికార్జున్,వెంకట్ రెడ్డి,లక్ష్మణ్ మెస్త్రీ,జైపాల్ రెడ్డి,ఇంద్ర సేన రెడ్డి,మల్లారెడ్డి,యాదగిరి మేస్త్రి,శ్రీనివాస్ రెడ్డి,సాంబ శివుడు,రాజేందర్ రెడ్డి,చంద్రారెడ్డి,నరసింహ ముదిరాజ్,వేంకటేశ్వర రెడ్డి,సురేందర్ రెడ్డి,వెంకటేష్, రవి,దామోదర్ రెడ్డి,బాల శౌరి,నర్సింహులు,గోవర్ధన్ రెడ్డి,రాములు,నాగరాజు,కొల వేంకటేశ్వర రావు,దశరథ్,,వెంకట్ రెడ్డి,రవి,భాస్కర్, లక్ష్మమ్మ యాదవ్,భూలక్ష్మి,ప్రకాష్,సోమి రెడ్డి,రాజు మరియు ఇతర కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# తివర్ణ పథకాన్ని ఆవిష్కరించిన ఎం.విఠల్.

**కూకట్ వల్లి, ఆగస్ట్ 15 (వార్తాప్రభ):** 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని



పురస్కరించుకొని గురువారం కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ కమ్యూనిటీ పైన హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా వద్ద జెండా ఆవిష్కరించిన ఎం విఠల్. ఈ మాట్లాడుతూ హనుమాన్ నగర్ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీ. నర్సింలు,కుమార్ యాద వ్,ఎక్నాథ్, బాలు యాదవ్, పరమేష్ గౌడ్,శివ కుమార్, సోపాన్ రావు,వెంకట్ యాదవ్,గంధం ఎర్రన్న. శంకర్ సింగ్,కాసిం యాదవ్,రాములు,మల్లేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, మహిళలు,లలిత, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జగమంతా స్వాతంత్ర సంబరాలు



**విస్సన్నపేట ఆగస్టు 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు పంచాయతీ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు . అనంతరం ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు సర్దార్ వల్లభాయ్ పటేల్ భగత్ సింగ్ మహాత్మా గాంధీ ఝాన్సీ లక్ష్మీబాయి బాలగంగాధర్ తిలక్ వంటి త్యాగదనులు ఎందరెందరో స్వాతంత్రం కొరకు పోరాడి వీర స్వర్గం అలంకరించారన్నారు. వారు ప్రాణ త్యాగాలు చేసి మనకు స్వేచ్ఛ స్వతంత్రాలను అందించారని ఆమె చెప్పారు . వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు .మిలటరీ నేవి మెన్ తుంగల నరేంద్రబాబుకు స్వాతంత్ర దినోత్సవ ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఎంపీపీ పి ఎం వనజాక్షి రాజేష్ దంపతులు, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు ఈవోపీఆర్డి ఝాన్సీ రాణి, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శీను), ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల నాగమణి, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి మండల జనసేన అధ్యక్షులు యాసీన్, మండల బిజెపి అధ్యక్షురాలు సుమ ,పట్టణ జనసేన అధ్యక్షులు నందమూరి వెంకటేశ్వరరావు ఎంపీటీసీలు గద్దల మల్లయ్య ,మేడా తిరుపతిరావు మాజీ ఎంపీటీసీ పెండెం నాగేశ్వరరావు, వార్డ్ మెంబర్లు సానం సత్యవతి నాగేంద్ర రావు దంపతులు, మురుగల గౌరీ ప్రసాద్ దంపతులు, ఒకటవ వార్డు మెంబర్ వెంకట్రావు ,లకు%శీ% పవన్ కుమార్ దంపతులు, మాజీ సర్పంచ్ పల్లెపా%శీ% లక్ష్మయ్య, విశ్రాంత లెక్చరర్ ముంగా జయరాజు, తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ రెడ్డి శేషగిరి బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు ముత్తం శెట్టి శ్రీను, సభ్యులు గొర్రె లాజర్ ,జేటి రాజేంద్రప్రసాద్, టిడిపి జిల్లా మైనార్టీ నాయకులు బహదూర్ భాష జిల్లా టిడిపి నాయకులు ఆకుల రాధాకృష్ణ, రామినేని వెంకట రామారావు, జనసేన సీనియర్ నాయకులు అడపా శ్రీనివాసరావు, కుమార్ విద్యాసంస్థల అధినేత కుమార్, లలితా సూపర్ మార్కెట్ భాగస్వామి రామకృష్ణ సుధాకర్ స్టాలిన్ కేజీ స్వామి దాయక నారాయణ ఆకుల సత్యనారాయణ అబ్బినేని మల్లికార్జున రావు ఈవో హరికృష్ణ, ధనరాజ్ కంకట మోహనరావు కోట శ్రీను కోట కిట్టు ఏ హరి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ లో గుడ్డల రాంబాబు గోళ్ళ వెంకట గురునాధరావు, ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద ఆర్యవైశ్య ప్రముఖులు కేవీ నాగేశ్వరరావు అనుమోలు శివ బాజీ కే బద్రీనాథ్ తదితరులు జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో కాలనీ అధ్యక్షులు భేరి



**హైదరాబాద్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలు పురస్కరించుకొని కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ముందుగా దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే నరసింహ యాదవ్, ఉపాధ్యక్షుడు రాయుడు, కంపెనీ ప్రొప్రైటర్ మణికంఠ రవి నాయక్, ప్రభాకర్ చారి, అన్న దొర, నరేష్ నాయక్, కే రాము యాదవ్, దశరత్ నాయక్, సురేష్ నాయక్, బాలరాజ్ సాగర్, భరత్, భేరి చంద్రశేఖర్ యాదవ్, బేరి సహస్రయాదవ్, రాజు, అశోక్, సాయి చరణ్ పైల్వాన్, శ్రీనివాస్, తేజ, కృష్ణ, కాలనీ పెద్దలు అసోసియేషన్ సభ్యులు యువజన నాయకులు చిన్నారులు పాల్గొని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

# కలెక్టర్, ఎస్పీ , మంత్రి చేతుల మీద ఉత్తమ సేవా పురస్కారం ఎపిఎం కె,సి వీరన్న



**ఎమ్మిగనూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజకవర్గం పరిధిలో నందవరం మండల కేంద్రంలో వైకెపి వెలుగు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏపీఎం కెసి.వీరన్న కు ఆగష్టు పదిహేను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మరియు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ ఉద్యోగి గా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ఏపీఎం కేసి వీరన్న కు నందవరం మండలం వైకెపి వెలుగు సిబ్బంది, విఓఏ లు, పొదుపు సంఘాల మహిళలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ సేవలకు పురస్కారం





**కాకినాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆయా శాఖలో ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులకు,సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా సేవా పురస్కారం అందుకున్నారు. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఆదిమూలపు మోహన్ , కార్యాలయ ఏ ఓ. ఎమ్.సత్తిబాబు, పెద్దాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎమ్ హరినాథ్ రెడ్డి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.

## 108 సిబ్బంది ఎస్ బాబుకి ఉత్తమ ప్రశంసా పత్రం



**కంకిపాడు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో గత 11 సంవత్సరాలుగా 108 వాహనంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ బాబుకి కృష్ణాజిల్లాలో మండలం నుంచి ఉత్తమ సేవలు అందించినందుకు గాను మచిలీపట్నం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 11 సంవత్సరాలుగా చేసిన సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని బాబు తెలియపరిచారు.

# దేశ భద్రత కోసం కుటుంబ సంక్షేమాన్ని లెక్కచేయకుండా దేశ సేవలో నిమగ్నమైన సైనికులకు పాదాభివందనాలు

● మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు



**మార్కాపురం, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** దేశ భద్రత కోసం కుటుంబాలను సైతం లెక్కచేయకుండా దేశభద్రతే అంతిమ లక్ష్యంగా పనిచేస్తూ అసలు బాసిన అనేకమంది వీర సైనికుల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన అమర్ జవాన్ స్తూపాన్ని మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు పుష్పగుచ్ఛన్ని ఉంచి నివాళులర్పించారు. శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని తెలియజేశారు. అంతర్గత భద్రత కోసం అహెూరాత్రులు కృషి చేసిన చేస్తున్నటువంటి సైనికులకు, మాజీ సైనికులను తాను ఎప్పుడు గౌరవిస్తానని, వారు చేసే ప్రతి పనులు తన వంతు సహకారాన్ని అందిస్తానని కూడా రాంబాబు ప్రకటించారు. మార్కాపురం డివిజన్లో ఉన్నటు వంటి గిద్దలూరు నియోజకవర్గం శ్రీకాకుళం జిల్లా తర్వాత ఎక్కువ మంది సైనికులను దేశానికి అందించినటువంటి చరిత్ర కలిగి ఉందని, అటువంటి నియోజకవర్గంలో నేను 15 సంవత్సరాలు రాజకీయాలు చేశా అన్నారు. అనేకమంది మాజీ, ప్రస్తుత సైనికుల సంక్షేమం కొరకు గిద్దలూరు శాసనసభ్యుడుగా ఉన్న పది సంవత్సరాల్లో తన వంతుగా సహకరించా అని ఆయన తెలియజేశారు.. మున్సిపల్ చైర్మన్ చిల్లంచర్ల బాలమురళీకృష్ణ మాట్లాడుతూ నిర్మాణానికి అన్ని విధాల అనుమతులను అందించామని, సైనిక కుటుంబాలకు భారతదేశ ప్రజలందరూ కూడా రుణపడి ఉంటారని తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మాజీ సైనికులచే ఈరోజు తనకు సన్మానం జరగడం అనేది తన పూర్వజన్మ సుకృతం అని ప్రకటించారు. సైనికుల సంస్కరణార్థం గౌరవార్థం ఏర్పాటు చేసినటువంటి అమర జవాన్ల స్థూపాన్ని ఈరోజు మార్కాపురం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని సైనిక సంక్షేమ సంఘ ప్రతినిధులను యాదవ్ కొనియాడారు. మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో త్వరలో మార్కాపురం పట్టణంలో 100 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేయవలసిందిగా మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు చేసిన సూచనకు తాను కూడా సంపూర్ణ సహకారాలు అందిస్తారని యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సైనిక సంక్షేమ సంఘ సభ్యులచే అన్నా రాంబాబుకు, మున్సిపల్ చైర్మన్ కు, పి ఎల్ పి యాదవ్ కు ఘనంగా సన్మానం జరిగింది..




**యువ న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్ ను సన్మానిస్తున్న గౌరవ జిల్లా ఆరవ అదనపు కోర్టు జడ్జి,పలువురు న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాశయ్య మరియు అడ్వకేట్లు**
**-మార్కాపురం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :**

# జన్మభూమి పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కాకినాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** శ్రీ నగర్ లో సుమారు27 సం క్రితం నిర్మించిన జన్మభూమి పార్కుకు నూతనంగా వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ను ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఆధ్యర్యంలో 78 వ స్వతంత్ర దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుమారు 29 సంలు భారత వాయు సేనలో దేశానికి సేవలు అందించి, 1971 సం.లో జరిగిన బంగ్లాదేశ్ యుద్ధలో కూడా పాల్గొన్న వారెంట్ ఆఫీసర్ గౌరవ శృంగారం గణేష్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78వ స్వతంత్ర దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని,భారత దేశం,సాటి భారతీయ పౌరుల పట్ల ప్రతి ఒక్కరు గౌరవ, బాధ్యత కలిగి ఉండాలని,అన్ని కులాలు,మతాల వారు కలసి మెలసి సోదర భావంతో జీవించాలని కోరారు. వారు తన 29 సం.ల సర్వీసులో జరిగిన అనేక సంఘటనలు పెద్దలకు,పిల్లకు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష,కార్యదర్శిలు మచ్చేట్టి హర గోపాల్, జనసేన చినబాబు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఈ పార్కుకు పెద్దలు,మహిళామణులు, యువకుల సహకారంతో నూతన కమిటీ ఏర్పాటు చేసుకుని మొదటిసారిగా ఈ పార్కులో స్వతంత్ర దినోత్సవం జరుకోవడం ఆనందంగా ఉందని,ఎందరో మహానుభావులు వారి జీవితాలను త్యాగం చేసి, పోరాటాలు చేసి సాధించిన ఈ స్వతంత్ర భారతదేశం పట్ల భక్తి,గౌరవం బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకుల కు,అధికారులకు తోటి వాకర్స్ కు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో సిటీ ,రూరల్ శాసన సభ్యులు వనమాడి కొండబాబు, పంతం నానాజీ,పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సహకారంతో ఈ పార్కుకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పార్కు వాకర్స్ పెద్దలు అంతా కలసి కృషి చేస్తామని తెలిపారు. జెండా వందనం అనంతరం పెద్దలకు,పిల్లలకు చాక్లెట్స్ పంచి పెట్టారు. ఇంకా ఈ కార్యక్రమంలో పైడా వెంకట నారాయణ, ఎస్,కె.మోహన్ రావు,కర్రి రాజు, యల్.గాంధీ,హరీష్,శ్రీమన్నారాయణ, నరసింహ మూర్తి, సత్తిబాబు,వాసు,వెంకట నారాయణ,మున్సిపల్ అధికారి షిరిల్,రాజు,నాళం వెంకటేష్ ఇంకా పలువురు పాల్గొన్నారు.

# కోడూరు లో వైభవంగా పంద్రాగస్టు వేడుకలు

● గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గులు, వ్యాసరచన పోటీలు





**జి.కొండూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** మండలంలోని కోడూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ వంగూరి ప్రసాద్ ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగా యి. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ,ఉపాధి హామీ పథకం శిలాఫలకం వద్ద సర్పంచ్ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కూటమి ప్రభుత్వం పంద్రాగస్టు వేడుకలకు పంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడంతో ఈసారి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అంగరంగ వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పంద్రాగస్టు వేడుకలకు చిన్న పంచాయ తీలకు రూ.10 వేలు,మేజర్ పంచాయ తీలకు రూ.25 వేలు నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ జె.రామారావు,గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు,గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అమరాజా విద్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తిరుపతి,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** కరకంబాడి అమర రాజా విద్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథి అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌరినేని రమాదేవి మాట్లాడుతూ మన స్వేచ్ఛ, మన హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనము స్మరించుకోవాలని, వారి త్యాగాలను తలుచుకున్నప్పుడల్లా మన హృదయాలు గర్వంతో కృతజ్ఞతతో నిండిపోవాలని తెలియజేశారు. మన దేశం సాంకేతికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిందని ఇంకా అభివృద్ధిని సాధించాలంటే ఈనాటి విద్యార్థులే రేపటి అభివృద్ధికి కారణమని తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి పదవ తరగతి పరీక్షలలో మొదటి ఐదు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విచ్చేసి అందరినీ ఆకర్షితులను చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తిని చాటేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గ్లోరీ దేవప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మువన్నటల జెండా రూపంలో మన జాతి గొప్పతనం రెపరెపలాడుతోంది

● నూతన సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిన యంయల్ఏ పులివర్తి నాని



**చంద్రగిరి,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** మువ్వన్నటల జెండా రూపంలో మన జాతి గొప్పతనం వినీలాకాశంలో రెపరెపలు ఆడుతున్నదని చంద్రగిరి ఎంయల్ఏ పులివర్తి నాని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ఎమ్మెల్యే నాని చంద్రగిరి తాశీల్దారు కార్యాలయానికి చేరుకొని అందరితో కలిసి 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని కొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. తాశీల్దారు కార్యాలయానికి చేరుకున్న ఎంయల్ఏకి యన్ సిసి కెడ్రటిడియట్ల బ్యాండు వాయిద్యలతో అందించిన ఆత్మరౌ గౌరవ వందనంను ఎంయల్ఏ స్వకేరించారు. స్వాతంత్ర దినోత్సవ పాల్గొనటానికి వచ్చిన పోలీసులు, రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బందితోపాటు పలువురు అధికారులను ఎమ్మెల్యే నాని ఆప్యాయంగా పులకరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రగిరి తాసిల్దార్ జాతీయ జెండాను ఎగరవేసి, సెల్యూట్ చేసి జాతీయ జెండాపై తనకున్న దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ భారతదేశ బానిసత్వాన్ని పారదోలి స్వాతంత్రం సంపాదించడానికి ఎంతోమంది అశువులు బాబాయిని, అలాంటి త్యాగబుద్ధులకు మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. పెద్దలు అందించిన స్వాతంత్రాన్ని కాపాడుకుంటూ భావితరాలకు తిరిగి అప్పగించాల్సిన బాధ్యత నేటి తరం పై ఉందన్నారు. రాజ్యాంగం అందించే హక్కులను బాధ్యతలను అనుభవిస్తూ ముందుకు సాగాలే తప్ప సొంత భావాలను, రాజ్యాంగాలను బలవంతంగా అందరి పైన రుద్దటం స్వరాజ్య స్ఫూర్తికే విరుద్ధమన్నారు. స్వతంత్ర భారతదేశంలో అన్ని వర్గాలు సమాభివృద్ధి చెంది సమోన్నత స్థానాలను అలంకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల పోలీసు అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**విశాఖ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్టణం వారు ఎంతో ఉత్సాహంగా, దేశభక్తితో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు హాజరై జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి. భారతి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్. సెట్టి, కోఆర్డినేటర్లు ఎం. శ్రీనివాస్ రావు, సుమ ప్రియ, అశ్విని, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు ఉన్నారు. వేడుక జెండా ఎగురవేయడంతో ప్రారంభమైంది. తరువాత జాతీయ గీతం మరియు "లక్ష్య మహాన్" యొక్క పదునైన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా అశ్విని మామ్ ప్రసంగిస్తూ విద్యార్థులను తన మాటలతో ఉత్తేజపరిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రీ ప్రైమరీ విద్యార్థుల ఫ్యాన్సీ డ్రెస్ షో, ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థుల నృత్యాలు, అన్ని తరగతుల విద్యార్థుల కరాటే ప్రదర్శనలతో పాటు పలు ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను చాటారు. ముఖ్య అతిథి నిమ్మరాజు గా చలపతిరావు, పాఠశాల కౌన్సిల్ యొక్క హెడ్ బాయ్ మరియు హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్ మరియు డిప్యూటీ హెడ్ గర్ల్ తదితరులను సత్కరించారు. విద్యార్థి ఎన్నికలతో సహా పలు కార్యక్రమాలను నిర్వహించడంలో పాఠశాల అంకితభావాన్ని చలపతిరావు రావు అభినందించారు. ఎన్నికల అధికారి మీనా సర్ కూడా అభినందించారు. స్వాతంత్ర్యం, ఐక్యత విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేసిన విద్యార్థుల్లో గర్వం, బాధ్యతతో ఈ కార్యక్రమం ముగిసింది. సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రేపటి బాధ్యతాయుతమైన మరియు దేశభక్తి గల పౌరులను పెంపొందించడానికి పాఠశాల యొక్క నిబద్ధతకు నిదర్శనం.

# వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం









**మైలవరం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 78వ స్వాతంత్ర దినోత్సవా న్ని పురస్కరించుకొని మైలవరం టౌన్, గ్రామాలలో వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. మైలవరం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,గ్రామ పంచాయతీ, గ్రామ సచివాలయాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మైలవరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆ గ్రామ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్రంధాలయంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు కోయ సుధ, చంద్రాల గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆ గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి జాతీయ పతాకాన్ని ఎగురవేశా రు. అలాగే జనసేన పార్టీ కార్యాలయం లో ఆ పార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల రామమోహన్ రావు (గాంధీ)జనసేనపార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బోలియాశెట్టి శ్రీకాంత్, జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,ఉపాధ్యక్షు లు గుమ్మడి శ్రీనివాసరావు,మైలవరం టౌన్ అధ్యక్షులు గజరావు శ్రీనివాసరావు తదితర నాయకులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

# ఉత్తమ ఎంపీడీవో గా ఈ సత్యకుమార్



**గన్నవరం, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో డిపిఓ జెసి చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో అవార్డును గన్నవరం ఎంపీడీవో ఈ సత్యకుమార్ అందుకున్నారు. మొత్తం ఉద్యోగ పర్వ ములో 11వసారి ఈ అవార్డు తీసుకున్నారు. గన్నవరం మండలంలో ఎంపీడీవో గా ఉద్యోగం చేపట్టిన సంవత్సరకాలంలోనే రెండవ అవార్డు తీసుకున్నారు. మొదటి అవార్డు ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జనవరి 26 2024 అందుకోవటం జరిగింది.

# లింగారెడ్డి పాలెం లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**కోడూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద నుండి లింగారెడ్డి పాలెం ప్రధాన సెంటర్ వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ యాత్రం శెట్టి శెట్టి శ్రీ దుర్గ, పంచాయతీ కార్యదర్శి కడవకొల్లు సుదీర్, మాజీ పంచాయతీ సర్పంచ్ కడవకల్లు నాంచారయ్య, గ్రామ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ వాడ వీరబాబు, జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ కడవకొల్లు హరికృష్ణ, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఏకత్వాలో అంబరాన్నంటిన స్వాతంత్ర దినోత్సవ సంబరాలు







**వీరులపాడు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** పొన్నవరం గ్రామంలో గల ఏకత్వ పాఠశాలలో గురువారం ఉదయం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి తెలిపారు. ఈ సందర్భంగా నాగ సూర్యవతి పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ అమరనేని సింధూరతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సూర్యవతి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయునికి కొత్త శకానికి నాంది పలికింది, బానిసత్వం మరియు బానిసత్వం నుండి విముక్తి పొందిన కొత్త జీవితం ప్రారంభమని అదే కారణంతో దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారని అన్నారు. అనంతరం అమరనేని సింధు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల నిరంతర మరియు నిశ్చయాత్మకమైన సంవత్సరాల అహింసా ప్రయత్నాలతో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అమరనేని రమేష్ బాబు, డైరెక్టర్ మనోజ్ అమరనేని, ఉపాధ్యాయులు బ్రహ్మం, అర్చన, డాన్స్ మాస్టర్ జగదీష్, మ్యూజిక్ టీచర్ రాహుల్, చిత్ర కళాకారుడు శివరాం ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

# ఘనంగా 78వ స్వాతంత్ర్య వేడుకలు....






● అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల గాథల ప్రస్తావన.. ● ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, పాఠశాలలు, మహనీయుల విగ్రహాలు, పట్టణ కూడళ్లు వద్ద జాతీయ జెండాలు ఎగురవేసిన అతిథులు.. ● పలు చోట్ల జరిగిన కార్యక్రమాలకు హాజరైన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు..












**గుడివాడ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 78వ స్వాతంత్ర్య వేడుకలు సందర్భంగా పట్టణం ప్రాంతాల్లో వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ, మరియు ప్రయివేటు పాఠశాలలు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకన్నాయి. ఆయా కార్యక్రమాలకు వార్డు నాయకులు మొదలు ఎమ్మెల్యే, ఎంపీ వరకు హాజరై జాతీయ జెండా మహత్తర శక్తి గురించి వివరించారు. మండల, డివిజన్ కార్యాలయాల్లోనూ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పిల్లలు, విద్యార్థులు మరియు పేదలకు మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక ఆర్.డి.ఓ. కార్యాలయంలో ఆర్.డి.వో. పద్మావతి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ప్రతి వ్యక్తి తమ విధులు సక్రమంగా నిర్వహించాలని, పౌరులు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నేరవేర్చిన రోజు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.టి. బాలాజీ, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కోర్టు భవనాల సముదాయం వద్ద :** స్థానిక ఏలూరు రోడ్ లోని కోర్టు భవనాల సముదాయం వద్ద భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. సుబ్రహ్మణ్యం పాల్గొని.. భారత జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు మనం గౌరవించే స్వాతంత్ర్యం లెజెండరీ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం, పోరాటానికి కారణమని అన్నారు. శాంతి, సామరస్యాలను పెంపొదించి. బలమైన భారతదేశాన్ని నిర్మించాలని సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బి. లక్ష్మినారాయణ, అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ పి. గాయత్రి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావేదికలో జెండా ఎగురవేసిన ఎంపీ వల్లభనేని బాలశౌరీ :** స్థానిక ఏలూరు రోడ్ లోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం పండగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే వెనిగండ్ల ఎన్డీఏ కూటమీ పార్టీల నాయకులతో కలిసి ఎంపీ వల్లభనేని బాలశౌరీ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపీ బాల శౌరీ, ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగ ఫలమన్నారు.అనేక ప్రాణత్యాగాలు, అనేకానేక జీవిత త్యాగాల ఫలితం ఈ స్వాతంత్ర్యమని, ఎందరో మహామహుల త్యాగాల వెల కట్టలేని బహుమతి ఈ స్వాతంత్ర్యమని, అటువంటి మహనీయులందరికీ శిరస్సు వంచి వినమ్రంగా నమస్కరిస్తున్నామనీ నాయకులు పేర్కొన్నారు.

**మున్సిపల్ పాఠశాలల్లో జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. :** ముందుగా నెహ్రూ చౌక్ సెంటర్లోని ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల.. కాకర్ల వీధిలోని టంగుటూరి ప్రకాశం పంతులు (గర్ల్స్ హై స్కూల్), ఎన్టీఆర్ స్టేడియం, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో జరిగిన వేడుకల్లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, గుడివాడ టౌన్, రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసె మురళీ, దానేటి సన్యాసిరావు, టిడిపి -జనసేన - బిజెపి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, ఐ టీడీపీ, తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో ఎన్డీఏ కుటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

**గుడివాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :** మార్కెట్ సెంటర్ వద్ద గల మహాత్మా గాంధీ మండపం నందు 78 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. జాతీయ జెండాని మాజీ సమరయోధులు, దివంగత నేత కురాళ్ళ భుజంగరావు కుమారుడు కురాళ్ళ భవ చేతుల మీద జాతీయ జెండా అని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డాది రాజేష్, పట్టణ మాజీ అధ్యక్షులు పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి పి. సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఉంగరాల హైమావతి, కార్యదర్శి చోడవరం రూప, గాంధీజీ తదితరులు పాల్గొన్నారు.

**ది గుడివాడ ఆఫీసర్స్ క్లబ్ అధ్వర్యంలో.. :** స్థానిక ది గుడివాడ క్లబ్‌లో ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి కమిటీ సభ్యులు, టీడీపీ నేత కామేపల్లి తులసీబాబు జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పొట్లూరి వెంకటేశ్వరరావు, సెక్రటరీ నిమ్మగడ్డ శివశకంర్, జాయింట్ సెక్రటరీ విశ్వంశెట్టి కృష్ణకిషోర్, కోశాధికారి డా॥ మాగంటి శ్రీనివాస్, సభ్యులు తోట వెంకటరాధకృష్ణ, పొట్లూరి వెంకటకృష్ణారావు, పిన్నమనేని సాంబశివరావు, నర్రా శ్రీనివాసరావు, కఠారి వెంకటరమణ, ముప్పా పూజేశ్వరరావు, నెరుసు జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ స్టేడియం ఆవరణలో :** గురువారం ఎన్.టి.ఆర్. స్టేడియం నందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. ఇందులో భాగంగా స్థానిక శాసనసభ్యులు, స్టేడియం గౌరవ ఉపాధ్యక్షులు వెనిగండ్ల రాము జాతీయ పతాకాన్ని ఎగురవేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మీరంతా క్రీడలలో మంచి శిక్షణ తీసుకొని మన దేశాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టాలని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్లు యలవర్తి శ్రీనివాసరావు, లంకదాసరి ప్రసాద రావు లు.. స్టేడియం కమిటీ జీవిత సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య, డా॥ గోగినేని వెంకట రత్నం, నెరుసు శేషగిరిరావు, పిన్నమనేని సాంబశివరావు, వల్లభనేని లక్ష్మి వర ప్రసాద్, దొప్పలపూడి రవి కుమార్, మాగంటి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

**విశ్వభారతి పాఠశాల నందు.. :** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విశ్వభారతి పాఠశాల, గుడివాడ నందు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల వ్యవస్థాపకులు పొట్లూరి శ్రీమన్నారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి విద్యార్థులను ఉద్దేశించి, స్వాతంత్ర్యం కోసం తృణ ప్రాయంగా ప్రాణాలు విడిచిన వీరయోధుల గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక నృత్యాలు, జాతీయత ఉట్టిపడేలా విద్యార్థులు నటించిన లఘు నాటిక ప్రదర్శించబడ్డాయి. సంస్కృతి మరియు దేశసేవ, భవిష్యత్తు పై విద్యార్థి పాత్ర వంటి అంశాలను ఉద్దేశించి జరిపిన వక్తృత్వ, చిత్ర పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు శ్రీమన్నారాయణ గారిచే అందించబడినాయి. చివరిగా యోగాభ్యాసనంతో విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్స్ విద్యార్థులను ఆకర్షించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రాధ, డీన్ శ్రీనివాస్, సి.ఇ.ఓ నీలిమ, వైస్ ప్రిన్సిపాల్ శివలక్ష్మి మరియు శారద లు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**విజయవాడ, ఆగష్టు 15 (వార్తాప్రభ) :** చిత్తరంజన్ గ్రేడ్ -II శాఖా గ్రంథాలయం సత్యనారాయణ పురం నందు గురువారం, 78 వ, స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో లో ముందుగా 33 వ డివిజన్ కార్పొరేటర్ వి. ఎన్. డి. ఎస్.ఎస్ శర్వాణి మూర్తి చే జెండా ఆవిష్కరించడమైనది. ముందుగా 33వ , డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్రం కోసం పోరాడి , వీర మరణం పొందిన ఎందరో మహానుభావులు అందరికీ వందనమ్ అని విద్యార్థులకు స్వాతంత్ర యోధుల గురించి వివరించారు. తదుపరి 33 వ డివిజన్ టి .డి.పి వర్కింగ్ ప్రెసిడెంట్ జి. విజయ్ కుమార్ మాట్లాడుతూ నేటి తరం రేపటి భవిష్యత్తు, అని విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి దేశ ప్రగతిని పెంపొందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్, సిబ్బంది, విద్యార్థులు , బి. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. చివరిగా విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టడమైనది.

## ప్రతిభ కు దక్కిన గౌరవం

● వి.వి.ఆర్.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కి విశిష్ట సేవా పురస్కారం



**మైలవరం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక వేమూలూరి వెంకటరత్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సొంగా సరళ కుమారి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన చేతులుమీదుగా మెరిటోరియస్(విశిష్ట సేవా పురస్కార్) అవార్డు అందుకున్నారు.విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా గురువారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరళకుమారి కి కలెక్టర్ సృజన ప్రశంసా పత్రాన్ని అంద జేశారు.కళాశాల ప్రిన్సిపాల్ గా ఆమె అందించిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నారు.విశిష్ట సేవా పురస్కార్ అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ సరళ కుమారి ని కళాశాల సిబ్బంది,విద్యార్థులు అభినందించారు. ఇది ఆమె ప్రతిభకు దక్కిన గౌరవం అని సిబ్బంది ప్రశంసించారు.

## దివంగత బిజెపి నేత ఇంట ఎగిరిన మువ్వన్నెల జెండా



**విస్సన్నపేట,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలులో భాగంగా దివంగత బిజెపి నేత డాక్టర్ జి వీరభద్రరావు నివాస ప్రాంగణంలో నియోజవర్గ కన్వీనర్ ఆధ్వర్యంలో పండగ వాతావరణం నెలకొన్నది. భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు గోళ్ళమూడి సత్యవాణి నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్ర రావులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు టి సుమ వివిధ విభాగాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**అవనిగడ్డ,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** పేదలు చట్టసభల్లో ప్రవేశించే లా ప్రజాస్వామ్యంలో విప్లవాత్మక మార్పులు రావాలని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు.గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అవనిగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జరిగిన వేడుకల్లో భాగంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు.స్వాతంత్ర్య దినోత్సవ ప్రాశస్త్యాన్ని వివరించారు.అనంతరం మోపిదేవిలో పాఠశాల విద్యార్థులు 300అడుగుల జాతీయ పతాకంతో చేసిన ర్యాలీలో పాల్గొన్నారు.తదుపరి పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు అనంతరం పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎస్ ఐ రామకృష్ణ



**విస్సన్నపేట,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** స్థానిక ఎస్ ఐ రామకృష్ణ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవటంతో బిజెపి తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు అభినందనలు తెలిపారు.లా అండ్ ఆర్డర్ సక్రమంగా నడిచేందుకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వహించిన ఎస్ ఐ రామకృష్ణకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ సృజన చేతుల మీదుగా అవార్డు సాధించటం సంతోషకరమన్నారు.

## స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న ప్రతీ మహనీయున్ని స్మరించుకోవాలి : మంత్రి సుభాష్



**అమలాపురం,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** బ్రిటీష్ దొరల పాలన నుండి భరతమాతకు విముక్తి కల్పించేందుకు ప్రాణాలొడ్డి పోరాడిన ప్రతి మహనీయున్ని స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక జి ఎం సి బాలయోగి స్టేడియం నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమే రక్షణగా దశబ్దాల తరబడి సాగిన స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు, త్యాగనిరతికి ఫలితమే మనకు దక్కిన స్వాతంత్ర్య ఫలాలన్నారు. జిల్లాను ప్రగతి పథంలో పయనింప చేయడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని ఆయన ఆకాంక్షించారు.స్వాతంత్ర్య పోరాటంలో అమరులై అశువులు బాసినత్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకుని నేటితరం యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తొలుతగా మంత్రి వాసంశెట్టి సుభాష్ అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. పోలీసు వర్గాల కవాతు గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గత ఏడాది సాధించిన అభివృద్ధి ప్రగతిని విశదీకరించారు. అనంతరం స్వేచ్చకు సూచికగా శాంతి కపోతాలను ఎగురవేశారు. వేడుకలలో భాగంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలకు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. వీటిలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెంచిన సామాజిక పింఛన్ల ఇతివృతంతో ప్రదర్శించిన శకటం ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా గనుల,భూగర్భ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఇసుక విధానం ఇతి వృతంతో మరియు పుర పరిపాలన మరియు పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని అన్నార్దుల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ల ఇతి వృతంతో ప్రదర్శించిన శకటాలు ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచాయి. అదేవిధంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలైన గేయ నృత్యరూపక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న అందరినీ విజేతలుగా ప్రకటించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ గుడిమెల్లంక ఆధ్వర్యంలో ప్రాచీన క్రీడ మల్ల కంభం ను ప్రదర్శించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో భాగంగా విశిష్ట సేవలు అందించిన జిల్లా అధికారులు 8 మంది మరియు ప్రభుత్వ విభాగాల్లో విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన సుమారు 245 మంది ఉద్యోగులకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, అమలాపురం, రామచంద్రపురం, కొత్తపేట ఆర్డీవోలు జి.కేశవర్ధన్ రెడ్డి, ఎస్.సుధా సాగర్, జి.వి.వి.సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కే.యం ప్రతాప్



**కుత్బుల్లాపూర్,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలలో, బస్తీలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ బస్తీల, కాలనీల సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కవులూరు లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

● గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు





**జి.కొండూరు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** మండలంలోని కవులూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ కొండా మరియమ్మ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఐ. రామచంద్రరావు పర్యవేక్షణలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మరియమ్మ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతు లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 78వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కంకిపాడు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు మరియు గ్రామాల్లో 78వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, టిడిపి నాయకులు రాజా, విక్రమ్, వెంకట్, రామారావు, జయప్రకాష్, పులి శ్రీను, కొండ నాగేశ్వరరావు, గోగినేని రమణ, పి రాజా, శివ పార్వతి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరణ చేశారు. నాలుగు సింహాల సెంటర్లోని వైసీపీ కార్యాలయంలో సర్పంచి బాకీ రమణ, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి, వైసిపి నాయకులు కుటుంబరావు, రాజు, మోహన్ రావు జెండా ఆవిష్కరణ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు . కంకిపాడు పంచాయతీ కార్యాలయం, గ్రంథాలయం, ప్రభుత్వ పాఠశాల వద్ద సర్పంచ్ బకీరమణా ఉప సర్పంచ్ చిరంజీవి గాంధీ, నెహ్రూ చిత్రపటాలకు పూలమాల వేసి జండా ఆవిష్కరణ చేశారు. మండలంలోని కోలవెన్ను జిల్లా పరిషత్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ కంచర్ల చిన్ని, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ సతీష్, శేషగిరి, జనసేన ప్రతినిధి అయ్యప్ప స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వ్యాసరచన పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పునాదిపాడు, కంకిపాడు, గొడవర్రు, కోలవెన్ను గ్రామాల్లోని అన్ని తరగతుల విద్యార్థిని విద్యార్థులకు దాత కంచర్ల చిన్ని అందజేసిన పెన్నులను పాత్రికేయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈడుపుగల్లు ఈ పాఠశాలలో మాజీ ఎంపీపీ దేవినేని రాజ జండా వందనం చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. మండలం కమ్యూనిటీ హాల్ వద్ద టిడిపి నాయకులు చలసాని రాధాకృష్ణ, కొండవీటి శివయ్య, సత్యనారాయణ, వీరస్వామి కనకారావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జండా వందనం చేశారు.

## బేతస్థ ఇంటిగ్రేటెడ్ స్కూల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**నూజివీడు,ఆగష్టు 15 (వార్తాప్రభ) :** బిస్సు స్కూలు విద్యార్థినీ విద్యార్థులు మార్చి ఫాస్ట్ చేసుకుంటూ కరస్పాండెంట్ సార్ శ్యామ్ మరియు మెలోడీ మేడం లను ఆహ్వానించారు. పతాక ఆవిష్కరణను ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలైన చెంగల్వల శైలజ ని ఆహ్వానించి చేయించారు. తరువాత ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆ తర్వాత మేడం మెలోడీ 78 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అక్కడ విచ్చేసిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థుల అందరిలోనూ ప్రేరణ కలిగించే విధముగా ప్రతి ఒక్క విద్యార్థి స్వతంత్రంగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బిస్ స్కూల్లో నిర్వహించిన డ్రాయింగ్ కాంపిటీషన్లో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సార్ శ్యాం మరియు మెలోడీ మేడమ్ గారి చేతుల మీదగా అందజేశారు. మరియు విజయవాడలో జరిగిన నాలుగు రాష్ట్రాల కుంఫూ పోటీలలో మన ఆంధ్ర రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ పోటీలలో మా బిస్ విద్యార్థినీ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ తృతీయ పథకాలు గెలిచిన వారికి ఈ సందర్భంగా బహుమతులు సార్ శ్యామ్ మరియు మెలోడీ మేడమ్ గార్ల చేతుల మీదుగా అందజేశారు. ఆ తర్వాత విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపి అందరికీ అల్పాహారం పంచి కార్యక్రమాన్ని ముగించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188